
సోమవారం 18 మే 2026

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



38కి సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంచుతూ ఆర్డినెన్స్ జారీ చేసిన రాష్ట్రపతి

- వివరాలు 4 లో.

## పన్నుల భారంతో పొగాకు రైతులు కుదేలు



- కేంద్రానికి రాసిన లేఖలో సీఎం చంద్రబాబు
- లేఖలో వాస్తవ పరిస్థితులను వివరించిన వైనం

3

అమెరికా సుంకాల దెబ్బకు

## రొయ్యల రైతులు కకావికలం..

కేంద్రంనుంచి సాయం కోరుతూ సీఎం చంద్రబాబు లేఖ



# హ్యాకర్లకు చెక్‌పెట్టే క్వాంటం కవచం

- అమరావతిలో దేశ తొలి సైబర్ సీక్రెట్ ల్యాబ్
- భారత్ క్వాంటం రేసులో వేగం పెంచిన రాజధాని
- ఆ రేసుకు కేంద్రంగా మారింది.. అమరావతి!

*ప్రపంచ టెలికమ్యూనికేషన్-ఇన్ఫర్మేషన్ సొసైటీ దినోత్సవం (మే 17) సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక చారిత్రక ప్రకటన చేశారు. దేశంలోనే మొట్టమొదటి 'క్వాంటం-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్' అమరావతిలో ఏర్పాటు కానుంది. సాధారణ సైబర్ దాడులను మాత్రమే కాదు, భవిష్యత్తులో క్వాంటం కంప్యూటర్ల ద్వారా జరగబోయే అత్యాధునిక హ్యాకింగ్ ప్రయత్నాలనూ తట్టుకునే సాంకేతికత ఇప్పుడు అమరావతిలో రూపుదాల్చుస్తోంది.*

2




# టూరిజమే మిగులుతుంది..!




- సీఎం చంద్రబాబు థియరీని నిరూపిస్తున్న ఏపీ
- రెండేళ్లలో రూ.20 వేల కోట్ల పెట్టుబడులు..
- 1.22 లక్షలమందికి ఉపాధి అవకాశాలు
- విదేశీ పర్యాటకుల సంఖ్యలో 127శాతం హైక్
- అంతర్జాతీయ బ్రాండ్లకు ఏపీ మ్యాప్‌పై చోటు
- డిజిటల్ ప్రచారం.. డ్రైవర్-గైడ్ వరకు
- అవార్డులను కొల్లగొడుతున్న ఏపీ పర్యాటక శాఖ

5

చదరంగ ప్రపంచం నుంచి

## డైనోసార్ల లోకంలోకి..




- అబ్బురపరుస్తున్న చిన్నారి దేవాన్ష్ అడుగులు
- డినో డీట్స్ టైటిల్‌తో యూట్యూబ్ చానల్
- తనయుడి టీజర్‌లో భాగమైన తండ్రి లోకేష్
- దేవాన్ష్‌కు నారా, నందమూరి కుటుంబాల విషెస్

3

జూన్ 12 వితంతువులకు

## కొత్త పింఛన్లు



- త్వరలో ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ఎన్నికల నాటికి విద్యుత్ ఛార్జీల తగ్గింపే లక్ష్యం
- కూటమి సంస్కరణల వల్లే మంచి ఫలితాలు

మంత్రి గొట్టిపాటి రవికుమార్

7

## క్రెడిట్ చోరీలో ఆరితేరిన వైసీపీ

- భోగాపురం, మూలపేటపై దిగజారుడు ప్రచారం
- గజపతినగరం తాగునీటి సమస్య పట్టించుకోలేదు
- కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.8 కోట్లతో పనులు
- మరో రూ.20 కోట్లు మంజూరు చేయించాం
- రహదారులు లేని గ్రామాలకు రహదారులు
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

4





## చెత్త నుంచి ఆదాయం

- ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో సత్ఫలితాలు
- గత వైసీపీ హయాంలో తీవ్ర నిర్లక్ష్యం
- ప్రజాప్రభుత్వం రాకతో వాటి పునరుద్ధరణ

4






# హ్యాకర్లకు చెక్‌పెట్టే క్వాంటం కవచం

- అమరావతిలో దేశ తొలి సైబర్ సీక్రెట్ ల్యాబ్
- భారత్ క్వాంటం రేసులో వేగం పెంచిన రాజధాని
- ఆ రేసుకు కేంద్రంగా మారింది.. అమరావతి!

అమరావతి (చైతన్య రథం): ప్రపంచ టెలికమ్యూనికేషన్-ఇన్ఫర్మేషన్ సొసైటీ దినోత్సవం (మే 17) సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక చారిత్రక ప్రకటన చేశారు. దేశంలోనే మొట్టమొదటి 'క్వాంటం-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్' అమరావతిలో ఏర్పాటు కానుంది. సాధారణ సైబర్ దాడులను మాత్రమే కాదు, భవిష్యత్తులో క్వాంటం కంప్యూటర్ల ద్వారా జరగబోయే అత్యాధునిక హ్యాకింగ్ ప్రయత్నాలనూ తట్టుకునే సాంకేతికత ఇప్పుడు అమరావతిలో రూపుదాలుస్తోంది.

**ఒక నెలలో రెండు చారిత్రక అడుగులు**

ఏప్రిల్ 14న వరల్డ్ క్వాంటం డే సందర్భంగా చంద్రబాబు ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అమరావతిలో పూర్తి స్వదేశీ నిర్మిత, ఓపెన్-యాక్సెస్ క్వాంటం కంప్యూటింగ్ ఫెసిలిటీని ప్రారంభించారు. అమరావతి 1ఎస్ మరియు అమరావతి 1క్యూ అనే రెండు సిస్టమ్స్ కలిగిన ఈ కేంద్రం.. దేశంలో తొలి స్వదేశీ నిర్మిత ఓపెన్-యాక్సెస్ క్వాంటం కంప్యూటింగ్ వేదికగా నిలిచింది. దాదాపు 85శాతం కాంపోనెంట్లు దేశీయంగా తయారు కావడం విశేషం. ఇప్పుడు ఆ ముందడుగుకు అనుగుణంగా క్వాంటం-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్ రూపంలో మరో మైలురాయి వస్తోంది.

**ఈ టెస్ట్ బెడ్ ఏ పనిచేస్తుంది?**

ఎస్ఆర్ఎం యూనివర్సిటీ-ఏపీ, సి-డాట్ (భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ల విభాగం), అమరావతి క్వాంటం వ్యాలీ త్రైపాక్షిక భాగస్వామ్యంతో టెస్ట్ బెడ్ నిర్మాణం జరుగుతోంది. క్వాంటం కమ్యూనికేషన్ హార్డ్‌వేర్, ఫొటోనిక్-ఆప్టికల్ సిస్టమ్స్, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీలు, సురక్షిత నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలు, నెక్స్ట్-జనరేషన్ సైబర్ డిఫెన్స్ సొల్యూషన్స్‌పై పరిశోధన-పరీక్షలు నిర్వహించడం దీని లక్ష్యం. సరళంగా చెప్పాలంటే.. ఈ ల్యాబ్ ఒక 'సైబర్ రక్షణ శిక్షణా కేంద్రం' లాంటిది. ఏ ఎన్‌క్రిప్షన్ పద్ధతి ఎంత నిరోధకంగా ఉంటుందో ఇక్కడ పరీక్షించవచ్చు. క్వాంటం కీ డిస్ట్రిబ్యూషన్ సాంకేతికత ఆధారంగా తయారుచేసిన సురక్షిత కమ్యూనికేషన్ పరిష్కారాలను ఇక్కడ అభివృద్ధి చేసి, పరీక్షించి, సర్టిఫై చేయవచ్చు.




**సి-డాట్ అనుభవం.. అమరావతికి బలం**

సి-డాట్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతి క్వాంటం వ్యాలీలో క్వాంటం కమ్యూనికేషన్ అండ్ సెక్యూరిటీ సొల్యూషన్స్‌పై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు నడుంగట్టింది. సి-డాట్ ఇప్పటికే క్వాంటం కీ డిస్ట్రిబ్యూషన్, పోస్ట్-క్వాంటం క్రిప్టోగ్రఫీ, క్వాంటం-సెక్యూర్ వీడియో ఐపీ ఫోన్స్‌వంటి అత్యాధునిక పరిష్కారాలను అభివృద్ధి చేసిన అనుభవం కలిగి ఉంది. ఆ విశేష అనుభవం ఇప్పుడు అమరావతి ప్రయోగశాలకు శక్తినిస్తోంది.

**భారత్ క్వాంటం భద్రతా ప్రణాళికలో భాగం**

ఇది కేవలం ఒక రాష్ట్ర ప్రాజెక్ట్ కాదు.. జాతీయ వ్యూహంలో ముఖ్య భూమిక. భారత్ క్వాంటం-సేఫ్ క్రిప్టోగ్రఫీకి వేగంగా మారడాన్ని జాతీయ ప్రాధాన్యత గా గుర్తించింది. క్వాంటం-ఎనేబుల్డ్ సైబర్ దాడుల ముప్పు ఇప్పుడు మరింత ప్రత్యక్షంగా మారుతోందని అంచనా. ఈ నేపథ్యంలో అమరావతి టెస్ట్ బెడ్ ఒక జాతీయ టెస్టింగ్ మరియు సర్టిఫికేషన్ మౌలిక సదుపాయంగా ఎదగుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తులు లేవు. బెంగళూరులో ఐఐఎస్సి, ఆర్ఆర్ఐ, సి-డాట్ సహకారంతో 1 కిలోమీటర్ ఫ్రీ-స్పేస్ లింక్ ద్వారా క్వాంటం కీ డిస్ట్రిబ్యూషన్ సాధించిన నేపథ్యంలో, అమరావతి కేంద్రం ఈ జాతీయ క్వాంటం నెట్‌వర్క్‌లో కీలకమైన నోడ్‌గా మారే అవకాశం ఉంది.

**యువత కోసం కొత్త కెరీర్ మార్గాలు**

అమరావతి క్వాంటం వ్యాలీ మిషన్ డైరెక్టర్ సివి శ్రీధర్ ఈ కేంద్రం 'భారత్‌ను ప్రపంచ అగ్రగామి క్వాంటం పరిశోధన హబ్‌లలో ఒకటిగా నిలిపే లాంచ్‌ప్యాడ్' అని అభివర్ణించారు. ఏపీ సీఎం చంద్రబాబు సైతం ఏపీ విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, యువ ఆవిష్కర్తలకు ఇది సరికొత్త అవకాశాల తలుపు తెరుస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**అమరావతి ఎందుకు ముందంజలో ఉంది?**


కేవలం నెల రోజుల వ్యవధిలో క్వాంటం కంప్యూటింగ్ ఫెసిలిటీ తర్వాత క్వాంటం-సెక్యూర్ కమ్యూనికేషన్ టెస్ట్ బెడ్ ప్రకటన రావడం.. అమరావతి క్వాంటం వ్యూహం ఎంత వేగంగా ముందుకు వెళ్తోందో చూపిస్తోంది.

ఎనిమిది నెలల్లోనే క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ నిర్మాణం పూర్తి చేయడం జాతీయ పరిశీలకుల దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు సి-డాట్ భాగస్వామ్యంతో వస్తున్న కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్ ఈ వేగానికి మరింత ఊపునిస్తోంది. రక్షణ, బ్యాంకింగ్, టెలికాం, హెల్త్‌కేర్ రంగాల్లో సురక్షిత కమ్యూనికేషన్ అవసరం రోజురోజుకూ పెరిగిపోతున్న వేళ..అమరావతి ఈ రంగంలో స్వదేశీ సాంకేతికతలు అభివృద్ధి చేసే జాతీయ కేంద్రంగా ఆవిర్భవించే దిశగా పరుగులు పెడుతోంది.

## పన్నుల భారంతో
# పొగాకు రైతులు కుదేలు

### కేంద్రానికి రాసిన లేఖలో సీఎం చంద్రబాబు

### లేఖలో వాస్తవ పరిస్థితులను వివరించిన వైనం



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లోని ఫ్లూ-క్యూర్డ్ వర్జీనియా పొగాకు రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారు. వారి గోడును కేంద్రానికి వినిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌కు వేర్వేరుగా లేఖలు రాశారు. 2026 ఫిబ్రవరి 1నుంచి అమల్లోకి వచ్చిన సవరించిన పన్నుల విధానమే సంక్షోభానికి మూలకారణమని ముఖ్యమంత్రి లేఖలో స్పష్టం చేశారు. సిగరెట్లపై జీఎస్టీ రేటు 28 శాతం నుంచి 40 శాతానికి పెంచారు. అంతేకాకుండా కేటగిరీ, పొడవును బట్టి ఎక్సైజ్ డ్యూటీని వెయ్యి సిగరెట్లకు రూ.2,050 నుంచి రూ.8,500 వరకు పెంచారు. జీఎస్టీ, ఎక్సైజ్ డ్యూటీ, నేషనల్ కలామిటీ కాంటింజెంట్ డ్యూటీ రూపంలో 'టాక్స్ ఆన్ టాక్స్' భారం మోపడంతో మార్కెట్‌లో కొనుగోళ్లు మందగించాయని సీఎం వెల్లడించారు. ఈ పరిణామాల ప్రభావం వేలంపై నేరుగా పడింది. గత ఏడాది కిలో పొగాకు ప్రారంభ ధర రూ.280 ఉంటే, ప్రస్తుత ఏడాది అది రూ.250కి పడిపోయింది. పొగాకు కొనుగోలు చేసే కంపెనీలు పరిమాణాన్ని తగ్గించుకోవడంతో రైతులకు నష్టం తప్పడం లేదు. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిస్థితుల కారణంగా ఎగుమతిదారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు 43 వేలమంది రైతులతో పాటు పొగాకు రంగంపై ఆధారపడిన లక్షలాది కార్మికుల జీవనోపాధి ప్రమాదంలో పడిందని సీఎం లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. చట్టబద్ధమైన సిగరెట్లపై పన్నులు మితిమీరితే అక్రమ పొగాకు ఉత్పత్తులు మార్కెట్‌లోకి వచ్చే ప్రమాదం కూడా పొంచి ఉందని కేంద్రం దృష్టికి తీసుకొచ్చారు. పొగాకు రైతుల ప్రయోజనాలు కాపాడేలా, మార్కెట్‌ను స్థిరీకరించేలా పెంచిన పన్నుల విధానాన్ని, ఎక్సైజ్ డ్యూటీని పునఃసమీక్షించాలని కేంద్ర మంత్రులకు రాసిన లేఖలో సీఎం చంద్రబాబు కోరారు.

## అమెరికా సుంకాల దెబ్బకు
# రొయ్యల రైతులు కకావికలం..

### కేంద్రంనుంచి సాయం కోరుతూ సీఎం చంద్రబాబు లేఖ

అమరావతి (చైతన్య రథం): అమెరికా విధిస్తున్న భారీ సుంకాల వల్ల ఆంధ్రప్రదేశ్ ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. రాష్ట్రంలోని 2.5 లక్షల ఆక్వా రైతు కుటుంబాలు, 30 లక్షలమందికి పైగా కార్మికుల ఉపాధి ప్రమాదంలో పడిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ రాశారు. ఆక్వా రంగానికి తక్షణ చేయూత అందించేలా పలు డిమాండ్లు కూడా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మరో లేఖలో పేర్కొన్నారు. రొయ్యల ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకం విధిస్తోంది. దానికి తోడు ఇతర పన్నులతో మొత్తం భారం 60 శాతానికి చేరుతోందని సీఎం లేఖలో వివరించారు. దీనివల్ల ఏపీనుంచి జరుగుతున్న రూ.25,000 కోట్ల ఎగుమతులకు తీవ్రంగా నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎగుమతుల్లో కష్టాలతోపాటు దేశీయ మార్కెట్‌లో కూడా ఆక్వా ఉత్పత్తుల ధరలు 20-25 శాతం మేర పడిపోయాయని పేర్కొన్నారు. రైతులకు కొంత ఉపశమనం కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం తనస్థాయిలో ఇప్పటికే చర్యలు తీసుకుందని సీఎం వివరించారు. రొయ్యల మేతపై కేజీకి రూ.9 తగ్గించడం, యూనిట్ విద్యుత్‌ను



రూ.1.50కే అందించడం ఆ చర్యల్లో భాగమే. కేంద్రం కూడా తక్షణం స్పందించాలని కోరుతూ సీఎం పలు విజ్ఞప్తులు చేశారు. వర్కింగ్ క్యాపిటల్ పరిమితులను 30 శాతానికి పెంచడం, వడ్డీ చెల్లింపులపై 240 రోజుల మారటోరియం, 5 శాతం వడ్డీ రాయితీ, తాత్కాలికంగా జీఎస్టీ మినహాయింపు ఇవ్వాలని అభ్యర్థించారు. అమెరికాతో సుంకాలపై చర్చలు జరపడంతోపాటు రష్యా, యూరోపియన్ యూనియన్, ఆస్ట్రేలియా వంటి ప్రత్యామ్నాయ మార్కెట్లకు ఎగుమతులు పెంచేలా చర్యలు చేపట్టాలని కోరారు. భారత సాయుధ దళాల ఆహారంలో రొయ్యలను చేర్చాలని, రొయ్యల రవాణా కోసం దక్షిణాది నుంచి ఉత్తరాది రాష్ట్రాలకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆక్వా రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితిని రూ.లక్షకు పెంచాలని కోరిన సీఎం, ఆంధ్రప్రదేశ్‌లో ప్రాన్ ప్రొడ్యూసర్స్ కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటుకు నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు ద్వారా రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ మంజూరు చేయాలని నిర్మలా సీతారామన్‌కు మరో లేఖలో విజ్ఞప్తి చేశారు. అదనంగా రాష్ట్రంలో మరో రీజినల్ ఫిషరీస్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేయాలని కూడా కోరారు.

## చదరంగ ప్రపంచం నుంచి
# డైనోసార్ల లోకంలోకి..

- అబ్బురపరుస్తున్న చిన్నారి దేవాన్ష్ అడుగులు
- డినో డీట్స్ టైటిల్‌తో యూట్యూబ్ చానల్
- తనయుడి టీజర్‌లో భాగమైన తండ్రి లోకేష్
- దేవాన్ష్‌కు నారా, నందమూరి కుటుంబాల విషెస్

ఉండవల్లి (చైతన్య రథం): ఒక చిన్నారి చదరంగం పజిల్స్‌తో వరల్డ్ రికార్డు సాధించాడు. ఇప్పుడు డైనోసార్ల రహస్యాలు చెప్పే యూట్యూబర్‌గా మారాడు. ఇది మంత్రి నారా లోకేష్ తనయుడు నారా దేవాన్ష్ అసాధారణ ప్రయాణం. పదేళ్ల నిండక ముందే దేవాన్ష్ చేసిన పని అందరినీ ఆశ్చర్యపరచింది. చదరంగ ప్రపంచంలో అత్యంత క్లిష్టమైన గ్రంథంగా పేరున్న '5334 ప్రాబ్లమ్స్ అండ్ గేమ్స్' పుస్తకంలోని 175 సంక్లిష్టమైన చెక్‌మేట్ పజిల్స్‌ను అతి తక్కువ సమయంలో పరిష్కరించి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో 'ఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్'గా చోటు సాధించాడు. చదరంగంలో ఒక్కో ఎత్తు వేసినట్లే, జీవితంలోనూ ముందడు గేయడం నేర్చుకున్న చిన్నారి.. ఇప్పుడు మరో లోకంలోకి అడుగుపెడుతూ అబ్బురపరుస్తున్నాడు, ఆ ఈడు పిల్లలకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

**అనూహ్యంగా డైనోసార్ల లోకంలోకి..**

'డినో డీట్స్'-ఈపేరే కుతూహలాన్ని రేకెత్తిస్తుంది. డైనోసార్లు, శిలాజాలు,పురాతన అవశేషాల గురించి దేవాన్ష్ సేకరించిన ఆశ్చర్యకరమైన నిజాలు, వింతలు, విశేషాలు ఇప్పుడు యూట్యూబ్ ఛానల్, పాడ్‌కాస్ట్ రూపంలో ప్రేక్షకుల ముందు కు వస్తున్నాయి. నవ్విస్తూనే ఆలోచింపజేసే శైలి దేవాన్ష్ సొంతం.కోట్ల సంవత్సరాలనాటి ప్రపంచాన్ని ఈతరం పిల్లల కు అర్థమయ్యే భాషలో చెప్పడమే 'డినో డీట్స్' ప్రత్యేకత.

**నారా, నందమూరి కుటుంబాల ఆశీర్వాదాలు**

టీజర్ విడుదల సందర్భంగా మంత్రి నారా లోకేష్ స్వయంగా పాల్గొని దేవాన్ష్ చెప్పే యూట్యూబ్, పాడ్‌కాస్ట్ ప్రత్యేకతలు తెలుసుకున్నారు. "దేవాన్ష్ సృష్టించిన ప్రాచీన ప్రపంచంలోకి నేను ఒక ప్రేక్షకుడిలా ప్రవేశించేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను" అని నారా లోకేష్ ఉద్వేగ్గంగా సోషల్ మీడియా పోస్టులో పంచుకున్నారు. నారా, నందమూరి రెండు కుటుంబాల సభ్యులూ దేవాన్ష్‌కు శుభాకాంక్షలు తెలిపాయి.

**ఒక్క చిన్నారి నిరూపిస్తున్న సత్యం**

వరల్డ్ రికార్డు సాధించిన బాలుడే.. ఇప్పుడు మైక్




పట్టుకుని లక్షలాది పిల్లలకు జ్ఞానాన్ని పంచాలని ఉవ్విళ్లూరుతున్నాడు. ఒక పనిమీద మనసుపెట్టి, దానిలో రాణించి, ఆ నేర్పును మరొకరికి పంచాలనే తపన -దేవాన్ష్ చిన్న వయసులోనే నేర్చుకున్న పెద్ద పాఠం. చదరంగం నేర్పించిన ఏకాగ్రత, డైనోసార్ల పట్ల ఉన్న అచంచలమైన అభిరుచి -ఈ రెండూ కలిసి 'డినో డీట్స్'కు పునాదులు వేశాయి. ఏ వయసులోనైనా.. ఏ రంగంలోనైనా.. - అభిరుచికి అవకాశమిస్తే అది ఎంత ఎత్తుకు ఎదగగలదో నారా దేవాన్ష్ ఒక నిలువుటద్దం!!

***ఛానెల్ లింక్స్***

YouTube - https://youtube.com/@dinodeets
Instagram - https://www.instagram.com/dinodeets/
Facebook - https://www.facebook.com/DinoDeets/



# న్యూక్లియర్ భవిష్యత్తు దిశగా..

### నేడు న్యూఢిల్లీలో కీలక సమావేశానికి హాజరవుతున్న లోకేష్

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆదివారం రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. టీడీపీ ఎంపీలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు న్యూఢిల్లీలో జరగనున్న యూఎస్ న్యూక్లియర్ ఎగ్జిక్యూటివ్ మిషన్ టూ ఇండియా సమావేశంలో లోకేష్ పాల్గొంటారు. భారత్‌లో సివిల్ న్యూక్లియర్ రంగంలో ప్రయివేట్ భాగస్వామ్యానికి తలుపులు తెరిచిన శాంటీ చట్టం అమలు నేపథ్యంలో, యూఎస్-ఇండియా స్ట్రాటెజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరమ్ మరియు న్యూక్లియర్ ఎనర్జీ ఇన్‌స్టిట్యూట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సమావేశంలో 20మంది అమెరికన్ న్యూక్లియర్ పరిశ్రమ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొంటున్నారు. సమావేశానికి ముందే యూఎస్ ఎనర్జీ సెక్రటరీ క్రిస్ రైట్ ఈ ప్రతినిధి వర్గానికి ప్రత్యేకంగా బ్రీఫింగ్ ఇచ్చారు. 2008లో భారత్-అమెరికా సివిల్ న్యూక్లియర్ ఒప్పందం కుదిరిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని కొవ్వాడ సహా రెండు స్థలాలు అమెరికన్ కంపెనీలకు 1,000 మెగావాట్ల న్యూక్లియర్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు కేటాయించారు. ఈ నేపథ్యంలో కొవ్వాడ ప్రాజెక్ట్ సహా స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల విషయంలో ఇరు దేశాల మధ్య సహకారంపై సమావేశంలో కీలకమైన చర్చలు జరగనున్నాయి. ఏపీకి విద్యుత్ అవసరాలు తీర్చే కొవ్వాడ ప్రాజెక్ట్ విషయంలో మంత్రి లోకేష్ ఈ సమావేశంలో ఏపీ ప్రయోజనాలను బలంగా వినిపించే అవకాశం ఉంది.

# చెత్త నుంచి ఆదాయం



- ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో సత్ఫలితాలు
- గత వైసీపీ హయాంలో తీవ్ర నిర్లక్ష్యం
- ప్రజాప్రభుత్వం రాకతో వాటి పునరుద్ధరణ

ఒంగోలు(చైతన్యరథం): చెత్త నుంచి సంపద సృష్టి ప్రారంభమైంది. రెండు జిల్లాల గ్రామ పంచాయతీల్లో చెత్త సంపద కేంద్రాలు కళకళలాడుతున్నాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన వీటిని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. ఐదేళ్ల పాటు నిరుపయోగంగా ఉంచి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మార్చింది. అవి ఇప్పుడు వినియోగంలోకి వచ్చాయి. చెత్త నుంచి సంపదను సృష్టించి పంచాయతీలకు ఆదాయాన్ని పెంచుతున్నా యి. ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 730 గ్రామ పంచాయతీలు ఉండగా 604 చెత్త సంపద కేంద్రాలు ఉన్నాయి. రెండు జిల్లాల్లో చెత్త సంపద కేంద్రాల ద్వారా జనవరి నుంచి ఇప్పటివరకు గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షలకు పైగా ఆదాయం వచ్చింది. ప్రస్తుతం రెండు జిల్లాల్లో 2,312 మంది గ్రీన్ అంబాసిడర్లను నియమించారు. ఆయా గ్రామపంచాయతీలకు కొత్తగా చెత్తసేకం`ణ కోసం 122 ట్రాక్టర్లు, 983 చెక్క రిక్షాలను పంపిణీ చేశారు. వాటి ద్వారా గృహాల్లో గ్రీన్ అంబాసిడర్లు తడి, పొడి చెత్తను సేక రించి సంపద కేంద్రాలకు తరలిస్తున్నారు. అక్కడ వర్మీకంపోస్టును తయారుచేసి విక్రయాలు ప్రారంభించారు. గడచిన ఐదునెలల్లో చీమకుర్తి మండలం ఆర్ఎల్పురం గ్రామ పంచాయతీలోని చెత్త సంపద కేంద్రం ద్వారా రూ.2.50 లక్షల ఆదాయం సమకూరింది. కంభం, బేస్తవారపేట, కందులాపురం, వైపాలెం, పామూరుల్లోని సంపద కేంద్రాల్లో కూడా ఆయా పంచాయతీలకు ఆదాయం లభిం చింది. మిగిలిన అన్ని చోట్ల కూడా చెత్త సంపద కేంద్రాల ద్వారా ఆదాయాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టారు. వాటి ద్వారా వచ్చే ఆదాయంతో గ్రామాల్లో లైట్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చడం, ఇతర ముఖ్యమైన పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నారు.

# క్రెడిట్ చోరీలో ఆరితేరిన వైసీపీ

- భోగాపురం, మూలపేటపై దిగజారుడు ప్రచారం
- గజపతినగరం తాగునీటి సమస్య పట్టించుకోలేదు
- కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.8 కోట్లతో పనులు
- మరో రూ.20 కోట్లు మంజూరు చేయించాం
- రహదారులు లేని గ్రామాలకు రహదారులు
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం(చైతన్యరథం): క్రెడిట్ చోరీలో వైసీపీ నాయకు లు ఆరితేరారని.. భోగాపురం ఎయిర్పోర్టు, మూలపేట పోర్టు తామే కట్టామని చెప్పుకునే స్థాయికి వారు దిగజారిపోయారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం గజపతి నగరంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మానాపురం బ్రిడ్జి గత తెలుగుదేశం ప్రభుత్వంలోనే మంజూరైందని తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో 20 శాతం కూడా పూర్తికాలేదని.. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వం ఆ బ్రిడ్జిని పూర్తి చేయ దం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. అలాగే ఐదున్నర దశాబ్దా లుగా రహదారి సౌకర్యం లేని భోజరాజపురం లాంటి గ్రామాలకు రహదారి ఏర్పాటు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుం దన్నారు. దశాబ్దాలుగా రహదారి లేని భోజరాజపురం, పి.లింగాల వలస, పాపయ్యవలస గ్రామాలకు కూడా కూటమి ప్రభుత్వంలోనే రహదారి సౌకర్యం కల్పించామని తెలిపారు. దత్తిరాజేరు మండ లంలో చాలా గ్రామాల్లో డ్రింకింగ్ వాటర్ సమస్య తీవ్రంగా ఉన్నా ఐదేళ్లు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలో రూ.8 కోట్లతో కొన్ని సమస్యలు తీర్చి.. మరో రూ.20 కోట్లతో ఆ మండలంలో డ్రింకింగ్ వాటర్ సమస్య కోసం నిధులు మంజూరు చేయించా మని తెలిపారు. నియోజకవర్గంలో ఈ రెండేళ్లలో రహ దారులు, డ్రైనేజ్, డ్రింకింగ్ వాటర్ సమస్యలు చాలావరకు పరిష్క రించాం.. గజపతినగరం హాస్పటల్ పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటు లోకి తీసుకువచ్చామని తెలిపారు.

# ఒకే టికెట్‌పై మూడురోజుల దర్శనం

- పవిత్రోత్సవాల్లో అవకాశం
- శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్



తిరుమల(చైతన్యరథం): వేసవి సెలవుల నేపథ్యంలో శ్రీనివాసుడు కొలువుదీరిన తిరుమల పుణ్యక్షేత్రం భక్తుల రద్దీతో కిటకిటలాడుతోంది. శ్రీవారికి ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఉన్నారు. లక్షలాది మంది భక్తులు తరలిరావడంతో.. స్వామి వారి దర్శనానికి చాలా సమయం పదు తోంది. అలాంటి సమయంలో శ్రీవారి భక్తులకు టీటీడీ పండగలాంటి వార్త చెప్పింది. శ్రీవేంకటేశ్వరస్వామి మూల మూర్తిని ఒకే టికెట్‌పై మూడురోజులు దర్శిం చుకునే అవకాశాన్ని భక్తులకు టీటీడీ కల్పిస్తోంది. శ్రీవారి ఆల యంలో ఈ ఏడాది ఆగస్టు 23 నుంచి 25వ తేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నా రు. ఆగస్టు 22న అత్యంత వైభవంగా నిర్వహించే ఈ ఉత్సవాలకు అంకురార్పణ చేస్తారు. ఈ పవిత్రోత్సవాల్లో పాల్గొనే భక్తులకు మే 21వ తేదీన టీటీడీ ప్రత్యేకం గా ఆన్‌లైన్‌లో టికెట్లు జారీ చేస్తుంది. ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేసే ఈ టికెట్‌ను ఇద్దరికీ కలిపి రూ.5 వేలు చెల్లించి కొనుగోలు చేయవచ్చు. ఈ టికెట్లు పొందిన భక్తులు పవి త్రోత్సవాలు జరిగే మూడురోజులు స్నపన తిరుమంజనంతోపాటు చివరిరోజు పూర్ణాహుతిలో పాల్గొనవచ్చు. ఈ పవిత్రో త్సవాల్లో పాల్గొనే భక్తులు సంప్రదాయ వస్త్రధారణతో ఉదయం 7 గంటలకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌- 1 వద్దకు చేరుకుని ఏదైనా ఫొటో గుర్తింపు కార్డు టీటీడీ సిబ్బందికి చూపించాల్సి ఉంటుంది. ఆలయంలో ఏడాది పొడవునా అర్చనలు, ఉత్సవాలు జరుగు తాయి. ఆ సమయంలో భక్తులు, సిబ్బంది వల్ల తెలియక కొన్నిదోషాలు జరుగుతుంటాయి. వాటివల్ల ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా ఆగమశాస్త్రం ప్రకారం ఈ పవిత్రోత్సవాలను టీటీడీ నిర్వహిస్తోంది.

# ప్రశాంతంగా తాలీం ఏ హునర్ టాలెంట్ టెస్ట్

- పరీక్షకు 6605 మంది విద్యార్థులు హాజరు
- జిల్లాల కలెక్టర్లు, యంత్రాంగానికి కృతజ్ఞతలు
- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన "తాలీం-ఏ-హునర్" టాలెంట్ టెస్ట్ రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 27 కేంద్రాల్లో ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష నిర్వహణలో 450 మంది సిబ్బంది పాల్గొని సమన్వయం చేశారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 7392 విద్యార్థుల్లో 6605 మంది విద్యార్థులు హాజరయ్యారు. 787మంది విద్యార్థులు గైర్హాజర య్యారు. పారదర్శకతకు ప్రాధాన్యతఇస్తూ కట్టుదిట్టమైన భద్రత, ప్రత్యేక పర్యవేక్షణ మధ్య పరీక్షలు నిర్వ హించారు. ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహణ కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో పని చేశారు. పలు జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు, డీఆర్వో లు, వక్ఫ్ బోర్డు సీఈఓ యాకుబ్‌బాషా స్వయంగా కేంద్రాలను సందర్శిం చారు. జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారుల పర్యవేక్షణలో, మైనారి టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీల ఆధ్వర్యంలో పరీక్షలు సజావుగా నిర్వహించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో పోలీసు బందో బస్తు ఏర్పాటు చేశారు. ఫస్ట్ ఎయిడ్ సేవల కోసం ఏఎన్ఎం నర్సులను ప్రత్యేకంగా నియమించారు. అన్ని పరీక్షాకేంద్రాల నుంచి జవాబుపత్రాలు కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య విజయవాడ కలెక్టర్ కార్యాలయానికి తరలించారు. అక్కడ ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో జవాబు పత్రాల మూల్యాం కనం చేపట్టనున్నారు.

### 38కి సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య

# పెంచుతూ ఆర్డినెన్స్ జారీ చేసిన రాష్ట్రపతి



ఢిల్లీ: సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆర్డినెన్స్ జారీ చేశారు. దీంతో సుప్రీం కోర్టు న్యాయమూర్తుల సంఖ్య ప్రస్తుతం ఉన్న 34 నుంచి 38కి (ప్రధాన న్యాయమూర్తితో కలిపి) పెరిగింది. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఇందుకు అనుగుణంగా బిల్లు ప్రవే శపెట్టనున్నారు. ప్రస్తుతం సుప్రీం కోర్టులో 92వేల కేసులు పెండింగ్ లో ఉన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు వేగంగా న్యాయసేవలు అందించాలన్న ఉద్దేశంతో కేంద్రంం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. న్యాయమూర్తుల సంఖ్య పెంపుతో తలెత్తే అదనపు ఖర్చును భారత సంఘటిత నిధి నుంచి సమకూరు స్తారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీజేఐతో కలిపి 32మంది న్యాయ మూర్తులు సేవలందిస్తున్నారు. రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది నవంబర్ లోపు నలుగురు న్యాయమూర్తులు పదవీ విరమణ చేయ నున్నారు. 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు 8 మంది న్యాయమూర్తులతో ప్రారంభమైన సర్వోన్నత న్యాయ స్థానం జడ్జీల సంఖ్య 76 ఏళ్లలో సంఖ్యాపరంగా 30, నిష్పత్తి ప్రకారం 375% పెరిగింది. చివరిసారిగా 2019లో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 30 నుంచి 33 (సీజేఐ మినహా)కు పెంచారు.

# గోల్డెన్ అవర్‌లో 108 సేవలు

- ఆరుగురికి తప్పిన ప్రాణాపాయం
- సకాలంలో ఆసుపత్రికి తరలింపు

కర్నూలు(చైతన్యరథం): కర్నూలు జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన ఘోర లారీ-కారు ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకు న్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది అప్రమత్తమై కేవలం నాలుగు నిమిషాల్లో ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తీవ్రగాయాలతో బాధపడుతున్న క్షతగాత్రులకు అక్కడి కక్కడే ప్రాథమిక చికిత్స అందించి అత్యంత కీలకమైన గోల్డెన్ అవర్ సమయంలోనే ప్రభుత్వ ఆసుపత్రికి సురక్షితంగా తరలించా రు. 108 సిబ్బంది వేగవంతమైన స్పందన, సమయోచిత వైద్య సహాయం కారణంగా గాయపడిన వారందరూ ప్రస్తుతం క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదానికి గురైన బాధితులంతా తూర్పుగోదావరి జిల్లా అమలాపురం ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. 108 అత్యవసర సేవలు సకాలంలో చేరుకుని ప్రాణాలను కాపాడటంతో బాధితుల కుటుంబసభ్యులు, స్థానికులు 108 సిబ్బందిపై ప్రశంసలు కురిపించారు. "సేవలో వేగం... స్పందనలో మానవత్వం" అనే నినాదాన్ని 108 సిబ్బంది మరోసారి నిజం చేశారు.

చైతన్యరథం



# టూరిజమే మిగులుతుంది..!

- సీఎం చంద్రబాబు థియరీని నిరూపిస్తున్న ఏపీ
- రెండేళ్లలో రూ.20 వేల కోట్ల పెట్టుబడులు..
- 1.22 లక్షలమందికి ఉపాధి అవకాశాలు
- విదేశీ పర్యాటకుల సంఖ్యలో 127శాతం హైక్
- అంతర్జాతీయ బ్రాండ్లకు ఏపీ మ్యాప్‌పై చోటు
- డిజిటల్ ప్రచారం.. డ్రైవర్-గైడ్ వరకు
- అవార్డులను కొల్లగొడుతున్న ఏపీ పర్యాటక శాఖ




అమరావతి (చైతన్య రథం): “అన్ని ఇజాలు పక్కకు పోతాయి. చివరకు టూరిజమే మిగులుతుంది” అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తరచూ చెబుతుంటారు. ఆ మాటలు కేవలం నినాదాలు కావని.. వాటి వెనుక పటిష్ఠమైన ప్రణాళిక ఉందని రెండేళ్ల కూటమి పాలన నిరూపిస్తోంది. పర్యాటకరంగాన్ని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ముఖ్య చోదక శక్తిగా మార్చే దిశగా ఏపీ వేగంగా అడుగులేస్తోంది. టూరిజం పాలసీ 2024-29తో ఐదేళ్ల స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను కూటమి ప్రభుత్వం నిర్దేశించింది. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించి పెట్టుబడిదారులకు క్యాపిటల్ సబ్సిడీలు, ఎస్‌జీఎస్‌టీ రీయింబర్స్‌మెంట్, స్టాంప్ డ్యూటీ మినహాయింపువంటి ఆకర్షణీయమైన రాయితీలు ప్రకటించింది. దేశంలో తొలిసారిగా టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ 2025 ద్వారా పారదర్శక పద్ధతిలో భూకేటాయింపులు జరుగుతున్నది ఏపీలోనే. ఈ చర్యల ఫలితం వెంటనే కనిపిస్తోంది. రెండేళ్లలో రూ.20 వేల కోట్లకు పైగా పెట్టుబడులు సాధించారు. 117 ఎంఓయూలు కుదిరాయి. వీటి ద్వారా 1,22,637 మందికి ఉపాధి లభించనుంది.

## అంతర్జాతీయ బ్రాండ్లకు ఏపీ మ్యాప్‌పై చోటు

తాజ్, మారియట్, ఐటీసీ, హయత్, ఒబెరాయ్, హిల్టన్ సహా 14 అంతర్జాతీయ హోటల్ బ్రాండ్లు రాష్ట్రంలో పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నాయి. వీటి ద్వారా కొత్తగా 7,770 హోటల్ గదులు అందుబాటులోకి రానున్నాయి. మైస్ (సమావేశాలు, ప్రదర్శనలు) పర్యాటకానికి అమరావతి, విశాఖపట్నం, తిరుపతి వేదికలుగా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.

## మల్టీ-ఎక్స్‌పీరియన్స్ టూరిజం గ్రిడ్

రాష్ట్రాన్ని ఒక సమగ్ర పర్యాటక గ్రిడ్‌గా రూపాంతరం చేసే ప్రక్రియ జోరుగా సాగుతోంది. విశాఖ, అరకు, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతిలలో 7 యాంకర్ హబ్‌లు, 25కు పైగా ప్రత్యేక సర్క్యూట్‌లు అభివృద్ధి అవుతున్నాయి. కార్డెలియా సంస్థ ద్వారా విలాసవంతమైన క్రూయిజ్ సేవలు, టైడావద్ద లగ్జరీ టెంట్ సిటీలు, ఈజ్‌మైట్రిప్ సహకారంతో హెలీ టూరిజం, లక్స్ క్యారవాన్స్ ద్వారా క్యారవాన్ పర్యాటకం అందుబాటులోకి వచ్చాయి. సూర్యలంకలో హౌస్‌బోట్లు, వాటర్ స్పోర్ట్స్ విజయవంతంగా నడుస్తున్నాయి. వచ్చే మూడు నెలల్లో భవానీ ఐలాండ్, సరస్వతీ ఘాట్, పుష్కర్ ఘాట్, గండికోటలోనూ ఇవి పర్యాటకులను అలరించనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 14 ప్రాంతాలలో దాదాపు 30 రకాల వినూత్న కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. త్వరలో మరో 21 ప్రాంతాలలో 100కు పైగా కొత్త పర్యాటక అంశాలు అందుబాటులోకి రానున్నాయి. పర్యాటకుల భద్రత కోసం ప్రత్యేక బీచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ కూడా సిద్ధమవుతోంది.

## పర్వదినాల్లో పర్యాటక శోభ

ఉత్సవాలు, పండుగలను పర్యాటక అభివృద్ధికి సాధనంగా మార్చడంలో ఏపీ ముందంజలో ఉంది. విజయవాడ ఉత్సవ్, అరకు చలి ఉత్సవ్, మసులా బీచ్ ఫెస్టివల్, అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్, ఫ్లెమింగో ఫెస్టివల్‌వంటి ఉత్సవాలు రాష్ట్రానికి జాతీయస్థాయి ప్రచారం తీసుకొస్తున్నాయి. పురాతన కోనసీమ జగ్గన్నతోట ప్రభల ఉత్సవానికి స్టేట్ ఫెస్టివల్ హోదా లభించడంతో లక్షలాది పర్యాటకులు తరలి వచ్చారు. యోగాంధ్ర సహా 10 ప్రధాన ఉత్సవాల్లో సుమారు 15 లక్షలమంది పాల్గొన్నారని అంచనా. 8 జిల్లాల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలకు 11 లక్షలమంది హాజరయ్యారు.

## డిజిటల్ ప్రచారం.. డ్రైవర్-గైడ్ వరకు

సోషల్ మీడియా ద్వారా 90 లక్షలమంది నెటిజన్లకు ఏపీ పర్యాటక ప్రాంతాలు చేరాయి. 110 షార్ట్ వీడియోలు, రీల్స్ తయారయ్యాయి. దేశంలోనే తొలిసారిగా రాపిడో భాగస్వామ్యంతో ఆటో, టాక్సీ డ్రైవర్లకు ‘డ్రైవర్-కమ్-గైడ్’ శిక్షణ ఇచ్చారు. కొండపల్లి బొమ్మలు, లేపాక్షి వారసత్వాన్ని గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌లపై ప్రదర్శించారు. ఎయిర్‌బీఎన్‌బీ, మేక్ మైట్రిప్ సహా పలు సంస్థల భాగస్వామ్యంతో 1,855 హోమ్‌స్టేలను అనుసంధానించారు. ప్రత్యేక ‘ఏపీ హోమ్‌స్టే పోర్టల్’ కూడా అందుబాటులోకి వచ్చింది.

## కేంద్రంనుంచి రూ.428 కోట్లు

రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి కేంద్రం 8 ప్రాజెక్టులకు రూ.428 కోట్లు మంజూరు చేసింది. స్వదేశీ దర్శన్ 2.0 కింద సూర్యలంక బీచ్‌కు రూ.97.52 కోట్లు, బొర్రా గుహలకు రూ.29.87 కోట్లు, గండికోట అభివృద్ధికి రూ.77.91 కోట్లు, అఖండ గోదావరి పునరుద్ధరణకు రూ.94.44 కోట్లు, సింహాచలానికి రూ.54.04 కోట్లు, అన్నవరం దేవస్థానానికి రూ.25.32 కోట్లు, అహోబిలం స్పిరిచువల్ ఒడిస్సీకి రూ.24.96 కోట్లు, నాగార్జున సాగర్ బౌద్ధ సర్క్యూట్‌కు రూ.25 కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులన్నీ జూలై 2026నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.

## పెరిగిన పర్యాటకులు.. లభించిన అవార్డులు

కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల ఫలితంగా పర్యాటకుల సంఖ్య గత ఏడాదితో పోలిస్తే 10.10% పెరిగింది. అందులో అత్యుత్సాహకరమైన అంశం ఏమిటంటే విదేశీ పర్యాటకుల సంఖ్యలో ఏకంగా 126.87% వృద్ధి నమోదవడం. ఈ విజయాలను గుర్తించిన నీతి ఆయోగ్ తన ప్రచురణలో ఏపీ పర్యాటకాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది. దక్షిణాదిలో అతి పెద్ద ట్రావెల్ ఎక్స్‌పో అయిన గ్లోబల్ ట్రావెల్ మార్కెట్-2026 సంస్థ ఏపీని ఉత్తమ పర్యాటక ప్రచార రాష్ట్రంగా ఎంపిక చేసింది. జూన్ 4న తిరువనంతపురంలో మంత్రి కందుల దుర్గేష్ ఈ అవార్డు అందుకోనున్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ ఇప్పటివరకు 30 జాతీయ, 3 అంతర్జాతీయ ప్రదర్శనల్లో పాల్గొని ఏపీ అందాలను ప్రపంచానికి చాటి చెప్పింది.

## లక్ష్యాలపై దృష్టి

50,000 క్లాసిఫైడ్ గదులు, 10,000 హోమ్‌స్టేలు, 20శాతం జీవీఏ సాధన, 5 లక్షల ఉద్యోగాల కల్పన -ఇవీ పర్యాటక శాఖ నిర్దేశించుకున్న లక్ష్యాలు. “ఏపీ ప్రకృతి ప్రసాదించిన నందనవనం. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో రెండేళ్లలో పర్యాటక శాఖను అభివృద్ధి బాట పట్టించాం. సరికొత్త ఆలోచనలతో రండి, పెట్టుబడులు పెట్టండి” అని మంత్రి కందుల దుర్గేష్ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నారు.



# తాగునీటి సమస్య రానివ్వద్దు



- తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి
- మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశం
- పాలకొల్లులో మున్సిపల్ వాటర్ వర్క్స్ సందర్శన

పాలకొల్లు(చైతన్యరథం): పట్టణంలో తాగునీటి ఎద్దడి సమస్యపై మంత్రి నిమ్మల రామానాయుడు సీరియస్‌గా స్పందించారు. ఆదివారం ఉదయం 5 గంటలకు ఎలక్ట్రికల్ మోటార్‌సైకిల్ స్వయంగా నడుపుకుంటూ ఆకస్మికంగా మున్సిపల్ వాటర్ వర్క్స్‌ను సందర్శించిన ఆయన తాగునీటి చెరువుల్లో నీటి నిల్వలను పరిశీలించారు. ప్రస్తుతం చెరువుల్లో ఉన్న నీటి పరిమాణం, అది ఎన్నిరోజుల వరకు సరఫరా చేయగలమన్న అంశాలపై అధికారు లతో చర్చించి అంచనాలు వేశారు. ముందస్తుగా ప్రత్యామ్నాయ చర్యలు ఎందుకు చేపట్టలేదని అడిగారు. రాబోయే రోజుల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. యుద్ధ ప్రాతిపదికన బోరు బావుల తవ్వకాలు చేపట్టి నీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. అదే విధంగా, మంచినీటి చెరువు వద్దే గడుపుతూ మున్సిపల్ అధికారులు, వాటర్ వర్క్స్ సిబ్బందికి తక్షణ చర్యలపై దిశానిర్దేశం చేశారు. అక్కడి నుంచి నేరుగా మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి అధికారులతో, కూటమి నాయకులతో వార్డులు వారీగా తాగునీటి అవసరాలపై సమీక్ష చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధప్రాతిపదికన తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జున్నూరు ప్రాంతంలో రెండు బోర్లు, ఎల్అండ్‌టీ సమీపంలో మరో రెండు బోర్ల ద్వారా నీటిని తీసుకుని సరఫరా చేసేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

పట్టణంలోని పాడైన హ్యాండ్ బోర్లను వెంటనే మరమ్మతు చేయాలని కూడా ఆదేశించినట్లు తెలిపారు. భవిష్యత్తులో సమస్యలు రాకుండా శాశ్వత పరిష్కారంగా రూ.760 కోట్లతో విజ్జేశ్వరం నుంచి గోదావరి జలాలను సురక్షిత తాగునీటిగా అందించే ప్రాజె క్టు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు నీటిని వృథా చేయరాదని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, పబ్లిక్ హెల్త్ సీఈ సుధాకర్‌రావు, ఎస్ఈ రత్నాకర్‌రెడ్డి, డి ఈ ఆర్.వి.విజయ్, మున్సిపల్ డీఈ, ఏఈలు, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ధి, బోనం చిన్నబాబు, కొల్లి ప్రసాదు, జక్కంపూడి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ వారం ఎండ ప్రచండం!

- గరిష్ఠ ఉష్ణోగ్రతలకు అవకాశం
- వాతావరణ శాఖ హెచ్చరికలు



అమరావతి(చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల్లో వచ్చే వారంరోజు ల పాటు ఎండలు మండనున్నాయి. ఈ నెల 19-24వ తేదీ మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతా వరణశాఖ హెచ్చరించింది. సగటు ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటే ప్రమాదం ఉందని, వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చ రించింది. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య బయటకు వెళ్లొద్దని నిపుణులు సూచిస్తున్నారు. ఆదివారం తెలంగాణలో ఆదిలాబాద్, కుమురం భీం, నిర్మల్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఆదివారం 16 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. ఆయా జిల్లాల్లో 41-44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమో దయ్యే అవకాశం ఉంది. సోమవారం ఏడు జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించింది. టోపీ లేదా టవల్ తలకు కట్టుకోవాలి. ముక్కు, చెవుల ద్వారా వేడి గాలి లోపలికి వెళ్లకుండా కర్చీఫ్ కట్టుకోవాలి. నూలు దుస్తులు ధరించాలి. గర్భిణులు, పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాల రోగాలతో బాధపడేవారు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండ వేడికి చెమటతో ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా పోతుంటాయి. దీనివల్ల అలసటతోపాటు అస్వస్థత కలుగుతుంది. వీలైనంత ఎక్కువ నీరు తాగాలి. కొబ్బరి నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలి. నిమ్మరసం ఉప్పు, చక్కెర కలిపి తాగొచ్చు. రేకుల ఇళ్లలో నివాసం ఉండేవారు. ఇళ్లలోకి నేరుగా ఎండ వచ్చేవారు, వేడి గాలులు నేరుగా వచ్చే ఇళ్లలో ఉండే వారు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. రేకులపై గడ్డి, జనపనార సంచులు వేసి వేడి తగ్గించుకోవాలి. వడదెబ్బతో అస్వస్థతకు గురైతే వారిని వెంటనే చల్లటి ప్రదేశానికి తీసుకెళ్లి తల నుంచి కాళ్ల వరకు తడి గుడ్డతో పూర్తిగా తుడవాలి. గాలి ఆడే విధంగా చూడాలి. కొంత తేరుకున్నాక ఓఆర్ఎస్ ద్రావణం తాగించి ఆసుపత్రికి తీసుకెళ్లాలి. ఎవరైనా వాంతులు, విరేచనా లతో బాధపడితే వారిని వెంటనే ఆసుపత్రికి తరలించాలి. కొన్ని రక్తపోటు మందులతో మూత్ర విసర్జన ఎక్కువగా ఉంటుంది. మూత్రం ద్వారా కూడా సోడియం, పొటాషియం తదితర లవణాలు వెళ్తూ ఉంటాయి. వీరు నీరు ఎక్కువగా తీసుకోవాలి.

## కాణిపాకం సన్నిధిలో హోంమంత్రి అనిత



చిత్తూరు(చైతన్యరథం): కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయకస్వామి ఆలయాన్ని ఆదివారం హోంమంత్రి వంగల పూడి అనిత దర్శించుకున్నారు. దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని అర్చకుల వేదాశీర్వచనం స్వీకరించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ఆత్మీయ స్వాగతం పలికారు.

# టెన్త్ టాప్ విద్యార్థులకు మంత్రి భరత్ విందు



కర్నూలు(చైతన్యరథం): నియోజకవర్గంలో పదో తరగతిలో టాప్ మార్కులు సాధించిన విద్యార్థు లకు మంత్రి టీజీ భరత్ గుప్తా ప్రత్యేక విందు ఇచ్చారు. టాప్-5లో నిలిచిన ప్రభుత్వపాఠశాలల విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. కర్నూలులో ని తన ఇంటికి వారిని ఆదివారం లంచ్‌కు ఆహ్వానించారు. ఈ సందర్భం గా పిక్కిలి లిఖిత (593), పింజరి గిరీష (591), మీసాల మేఘన (587), గాజుల రోహిత (582), కురువ మల్లికార్జున (581)ను అభినందించారు. వారి కుటుంబ నేపథ్యం సహా బాగోగులు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులోనూ ఇదే విధంగా కష్టపడి చదవాలని, మంచి మార్కులు సాధించాలని సూచించారు. మంత్రి నారా లోకేశ్ ఎంతో కృషిచేస్తూ విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసు కొస్తున్నారని చెప్పారు. మంత్రి తమను ఇంటికి పిలవడంపై విద్యార్థులు సంతోషం వ్యక్తంచేశారు. టీజీ భరత్‌తో కలిసి భోజనం చేయడంపై ఉప్పొంగి పోయారు. ఉన్నత చదువుల్లోనూ ఇలాగే కష్టపడి చదివి తల్లిదండ్రులకు, నియోజకవర్గానికి మంచి పేరు తీసు కొస్తామని మంత్రి హామీ ఇచ్చారు.



## ప్రతి మండలంలో

# మహానాడు కార్యక్రమాలు

### మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆదేశం

### పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం



విజయనగరం(చైతన్యరథం): సాలూరు తన కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సమావేశం నిర్వహించారు. మహానాడు నిర్వహణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆదేశాల మేరకు మహానాడు ఈనెల 27, 28 తేదీలలో వర్చువల్ పద్ధతిలో మంగళగిరి సెంట్రల్ పార్టీ కార్యాలయంలో మహానాడు జరగ నుంది. దానికనుగుణంగా ప్రతి మండలంలో మహానాడు కార్య క్రమాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. మండలాల వారీగా సమావేశాలు, ర్యాలీలు, పార్టీ జెండా ఆవిష్కరణలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామస్థాయి వరకు పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మహానాడు విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యకర్తల సమస్యలు స్వయంగా విని పరిష్కారానికి హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు ప్రభుత్వం, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యకర్తలే పార్టీకి బలమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరికి మద్దతు ధర పెంపు

## క్వింటా ధాన్యానికి రూ.72 - అన్నదాతల కళ్లలో ఆనందం

భీమవరం(చైతన్యరథం): దాళ్వా పంటలో అధిక దిగుబడులు సాధించి ఆనందంగా ఉన్న రైతన్నలకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. వరికి మద్దతు ధర క్వింటాకు రూ.72 పెంచింది. ఎప్పుడు రూ.50తో సరిపెట్టే ప్రభుత్వం 2026-27 సంవత్సరానికి రూ.72 పెరగడంతో రైతులు ఆనందంగా ఉన్నారు. ఇప్పటి వరకు క్వింటా కామన్ రకానికి రూ.2,369, గ్రేడ్-ఏ రకానికి రూ.2,389 ఉండేది. వచ్చే సార్వా, దాళ్వా పంటలకు (2026-27) కామన్ రకానికి రూ.2,441, గ్రేడ్-ఏ రకానికి రూ. 2,461గా నిర్ణయించారు. ఈ ఏడాది మూడు శాతం పెంచారు.



### రైతన్నలకు భరోసా..

కూటమి ప్రభుత్వం వచ్చాక వరిసాగులో రైతన్నలకు భరోసా వచ్చింది. గత ప్రభుత్వంలో పండించిన ధాన్యం అమ్ముకోవడానికే అవస్థలు పడ్డారు. సొమ్ము చెల్లింపులైతే నెలల తరబడి పట్టింది. వాటన్నింటికీ స్వస్తి చెప్పేలా కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంది. పంట మాసూళ్లయిన వెంటనే కొనుగోలు చేయడం, 48 గంటలలోపే ధాన్యం సొమ్ములు రైతులు ఖాతాల్లో పడుతున్నా యి. ఇలా రెండు పంటలలో 15 లక్షల టన్నుల ధాన్యాన్ని రూ. 3,600 కోట్లతో కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. దాంతో పాటు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవల పథకం కింద రైతుకు ఏడాదికి రూ. 20 వేలు అందిస్తున్నారు. రెండేళ్ళుగా రైతుల్లో జోష్ కనిపిస్తున్నది.

### రైతన్నలకు రూ.100 కోట్లు ప్రయోజనం

ప్రతి ఏటా వరి సాగులో రెండు పంటలు పండిస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో లక్షా 30 వేల మంది రైతుల వరకు సార్వా సాగులో 2 లక్షల ఎకరాలు సాగు చేసి 6.50 లక్షల టన్నులు పైగా ధాన్యం పండిస్తున్నారు. దాళ్వాలో 2.31 లక్షల ఎకరాల్లో 8.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి తెస్తున్నారు.

ఏడాదిలో 15 లక్షల టన్నుల ధాన్యం పండిస్తున్నారు. ఇప్పుడు మద్దతు ధర పెరగడంతో వచ్చే రెండు పంటల్లో రైతులకు రూ.110 కోట్లు అదనపు ఆదాయం లభిస్తుంది. ఎకరానికి రూ.5 వేలు వరకు అదనంగా ఆదాయం వస్తుంది.

### సాగు విస్తీర్ణం పెరుగుతోంది

గడిచిన నాలుగు పంటల్లో సాగుభూమి విస్తీర్ణం పెరుగుతూ వచ్చింది. గత ఏడాది దాళ్వాలో జిల్లాలో 2 లక్షల 17 వేల ఎకరాల్లో సాగు జరగ్గా ఈ ఏడాది 2 లక్షల 31 వేల ఎకరాల్లో సాగు చేపట్టారు. 14 వేల ఎకరాలు ఎక్కువగా చేశారు. సరాసరి దిగుబడి ఎకరానికి 55 నుంచి 60 బస్తాలు వస్తోంది. రానున్న పంటల్లో సాగు విస్తీర్ణం మరికొంత పెరుగుతుందని వ్యవసాయ శాఖ అంచనాలో ఉంది.

---

### అబద్ధాలు, అసత్యాలే

## వైసీపీ రాజకీయం

- కంపెనీలు వస్తుంటే తరిమేయాలని చూస్తున్నారు
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఫైర్



అమరావతి(చైతన్యరథం): తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రెస్ మీట్లు వదిలేసి ట్విట్టర్ బాట పట్టారంటూ వైసీపీ నేతలపై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించి అబద్ధాలు, అసత్యాలు వండివారుస్తు న్నారని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి ప్యాలెస్, ట్విట్టర్‌లో పిచ్చి ప్రేలాపణలు కట్టిపెట్టి మీడియా ముందుకు వచ్చి మాట్లాడాలంటూ వారికి ఆయన చురకలు అంటించారు. ఆదివా రం రాజధాని అమరావతిలో దేవినేని ఉమా మాట్లాడుతూ.. గత ఐదేళ్లు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఐసీయులో పెట్టిందని వైసీపీపై నిప్పులు చెరిగారు. 23నెలల్లో రాష్ట్రానికి రూ.23లక్షల కోట్ల పెట్టుబడులతోపాటు 24లక్షల ఉద్యోగాల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా డబుల్ ఇంజన్ సర్కార్ కూటమి ప్రభుత్వం పరిగెడుతోందని పేర్కొన్నారు. ఏపీకి ప్రతిష్ఠాత్మక కంపెనీలు వస్తుంటే.. వాస్తవాలు ఒప్పుకునే పరిస్థితిలో వైసీపీ లేదని వ్యంగ్యంగా అన్నారు. పోలవరం, ప్రజా రాజధాని అమరావతి పనులపై విషం చిమ్ముతున్నా రంటూ వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగ ట్టారు. భోగాపురానికి ఎర్రబస్సు రాదన్నారు.. నేడు ఎయిర్ బస్సులు దిగబోతున్నాయని పేర్కొన్నారు. 8.8 కోట్ల మంది పేదల ఆకలిని అన్న క్యాంటీన్లు తీర్చాయని దేవినేని ఉమా గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వేల కిలోమీటర్లు రోడ్లు వేస్తుంటే.. ఐదేళ్ల రహదార్లపై గుంతలు పూడ్చలేని మీరు రోడ్ల గురించి మాట్లాడ తారా? అంటూ వైసీపీ నేతలను సూటిగా ప్రశ్నించారు.

---

## జూన్ 12 వితంతువులకు కొత్త పింఛన్లు

- త్వరలో ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



నిమ్మాడ(చైతన్యరథం): వితంతువులకు జూన్ 12నుంచి కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శ్రీకాకుళంజిల్లా నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్త వుతున్న సందర్భంగా జూన్ 12నుంచి వితంతువులకు కొత్తపింఛన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం లబ్ధిదారులకు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ వైఫల్యం కారణంగానే రెవెన్యూ సమస్యలు ఉత్పన్నమ య్యాయని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన ఆయన వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ తక్షణమే న్యాయంచేయాలని, సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాసమస్యల పరిష్కారమే మా కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

## ఎన్నికల నాటికి విద్యుత్ ఛార్జీల తగ్గింపే లక్ష్యం

- కూటమి సంస్కరణల వల్లే మంచి ఫలితాలు
- మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి(చైతన్యరథం): రాబోయే ఎన్నికల నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు విద్యుత్ శాఖకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఇందులో భాగంగానే వినియోగదారులకు భారీ ఊరటనిస్తూ యూనిట్‌కు రూపాయి చొప్పున ఛార్జీలను తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ మేరకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'దేశంలో ట్రూఅప్ పేరిట ఛార్జీలు పెరుగుతుంటే.. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో ట్రూడౌన్ విధానం ద్వారా విద్యుత్ ఛార్జీలను తగ్గించేందుకు ప్రయత్నిస్తోంది. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన తప్పుడు విధానాల వల్ల విద్యుత్ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత ఎన్నో సంస్కరణలు, ప్రక్షాళన చర్యల వల్ల సానుకూల ఫలితాలు వస్తున్నాయి. భవిష్యత్తు విద్యుత్ అవసరాల ను దృష్టిలో ఉంచుకుని పునరుద్పాదక విద్యుత్ రంగాన్ని ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సహిస్తోంది. సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంతో జరిపిన ప్రత్యేక సంప్రదింపుల కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు రికార్డు స్థాయిలో 20 లక్షల ప్రధానమంత్రి సూర్యఘర్ కనెక్షన్లు మంజూరయ్యాయి. సామాన్యుడికి సైతం నాణ్యమైన,అంతరాయంలేని కరెంటును అత్యంత తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతోనే ప్రభుత్వం అడుగులు వేస్తోంది' అని మంత్రి పేర్కొన్నారు.



# వెలుగులు విరజిమ్మిన వీధి లైట్లు

**రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ లో 32 లక్షలు రూపాయలు జీవీఎంసీ నిధులుతో లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే వెలగపూడి**



విశాఖపట్టణం (చైతన్యరథం): 13వ వార్డు బీఆర్‌టీఎస్ రోడ్డును ఆనుకుని స్కిల్ డెవలప్మెంట్ నుంచి ఆరిలోవ చివరి బస్ స్టాప్ వరకు రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ లో 32 లక్షలు రూపాయలు జీవీఎంసీ నిధులుతో లైట్స్ వేయడం జరిగింది. ఆ లైట్లను విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు చేతులు మీదుగా స్విచ్ ఆన్ చేసి వెలిగించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఎలక్ట్రికల్ వర్క్స్ డిఈ ఎం.అన్నంనాయుడు, ఏఈ రాజేష్, ఇన్స్పెక్టర్ వేణు, వార్డు టీడీపీ అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు, వార్డు మాజీ కార్పొరేటర్ కెల్లా సునీతసత్యనారాయణ, విశాఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి పొత్రకండ ధర్మారావు, వార్డు టిడిపి ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి,యల్లమిల్లి సురేష్, ఉపాధ్యక్షులు కిల్లంశెట్టి శ్రీనివాస్, యువత అధ్యక్షులు వడిశెల శ్రీను, మహిళా ప్రధాన కార్యదర్శి కర్రి మణి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఖాదర్ భాష, బిసి సెల్ అధ్యక్షులు రుత్తల వెంకట్రావు, ఎస్సి సెల్ అధ్యక్షులు నేతల త్రినాధ్,పి ఐ బాలరాజు,పారిపిల్లి రామారావు,ఎస్ ఆర్ వి వి ప్రసాద్, పెన్మాత్స వర్మ,నెల్లి అప్పారావు,ఓశెట్టి పైడిరాజు, చింతలపూడి నాగేశ్వరరావు,మహాపాత్రో గోపిక్రిష్ణ,కరణం చిన్నప్పన్న,అనకాపల్లి రామలక్ష్మి,మహమ్మద్ నూరజహాన్, షేక్ లాలు, మజ్జి శ్రీదేవి,షేక్ పీరుబాబు, రాజేష్,కొల్లి చిరంజీవి, గురజాపు వాసు తదితరులు పాల్గొన్నారు.



# అరకు లోయలో భారీ వర్షం

అరకు (చైతన్యరథం): అరకులోయలో ఆదివారం మధ్యాహ్నం వర్షం దంచికొట్టింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత అధికంగా ఉంది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో వాతావరణంలో మార్పులు భారీ వర్షం గంటపాటు కురిసింది. దీంతో వాతావరణం బాగా చల్లబడింది. గత కొన్ని రోజులుగా ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం కురిసిన వానతో జనం ఉపశమనం పొందారు.మండలంలో ఆదివారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. గత వారం రోజులుగా భానుడి భగభగలతో అల్లాడిన జనం ఈ వర్షంతో సేదదీరారు. ఉదయం నుంచి మబ్బు వాతావరణం నెలకొంది. మధ్యాహ్నం 12 గంటలకు ఉరుముల, మెరుపులతో భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.





**విశాఖపట్టణం (చైతన్యరథం): విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో జ్ఞానాపురం ఎర్నిమాంబ అమ్మవారి జాతర సందర్భంగా విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభి రామ్ స్థానిక నేతలతో కలిసి అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారు అత్యంత మహిమగలది అని, ఈ అమ్మవారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఈఓ సురేష్ బాబా, టీడీపీ వార్డు నాయకులు , ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు**



# గీత కార్మికులకు అండగా ప్రభుత్వం

**రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు**



విజయనగరం (చైతన్యరథం): గీత కార్మికుల సంక్షేమం వారి కుటుంబాల భద్రత కోసం కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు స్పష్టం చేశారు. విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా పైడిమాంబ యాత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక యూత్ హాస్టల్‌లో నిర్వహించిన గీత కార్మికుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో గీత కార్మికులు, సంఘ ప్రతినిధులు పాల్గొని తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సత్తిబాబు గారు మాట్లాడుతూ గీత కార్మికుల విషయంలో గత వైసీపీ ప్రభుత్వం సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని మండిపడ్డారు. వారి సంక్షేమానికి కనీస చర్యలు తీసుకోవడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో పని చేసే గీత కార్మికుల భద్రత, ఆరోగ్య పరిరక్షణ, కుటుంబ సంక్షేమంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఏర్పడిన కూటమి ప్రభుత్వం వారి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రతిపక్షంలో ఉండగా చేసిన యువగళం పాద యాత్ర సమయంలో విశాఖపట్నం వేదికగా ఆయన దృష్టికి గీత కార్మికుల సమస్యలను తీసుకెళ్లడం జరిగిందని, ఆయన సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన మేరకు అధికారంలోకి రాగానే ఆ దిశగా కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు కూటమి పార్టీల నాయకుల దృష్టికి కూడా గీత కార్మికుల సమస్యలను వివరించి సానుకూల స్పందన రాబట్టామన్నారు. ప్రత్యేకంగా గీత కార్మికులు చెట్లెక్కే సమయంలో ప్రమాదవశాత్తు కిందపడే ఘటనలు తరచూ జరుగుతున్నాయని, అలాంటి సందర్భాల్లో బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రమాదాల్లో గాయపడిన వారికి, మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గీత కార్మికుల భద్రత కోసం బీమా, ఆరోగ్య సహాయం, సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకురావడంపై ప్రభుత్వం చర్యలు చేపడుతుందని చెప్పారు.గీత కార్మికుల పిల్లలకు విద్యా అవకాశాలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సంప్రదాయ వృత్తులను కాపాడుతూ గీత కార్మికుల జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలు చేస్తున్నారన్నారు.ఈ సమావేశంలో సిమ్మ అప్పారావు, కొలుసు శ్రీనివాసరావు, జే అప్పారావు, సిహెచ్ అప్పన్న, జి. ఎర్ని దేవుడు తదితరులు పాల్గొన్నారు.



**సింహాచలం దేవస్థానం ఆలయ కమిటీ బోర్డు సభ్యులు గా తనను నియమితులైన సందర్భంగా కనకల మురళీమోహన్ రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను గజపతినగరం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.**



# ఘనంగా మోదకొండమ్మ ఉత్సవాలు ప్రారంభం

## జాయింట్ కలెక్టర్ టి.శ్రీపూజ, ఆలయ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

పాడేరు (చైతన్యరథం):మోదకొండమ్మ మూడు రోజుల ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో ఉన్న మోదకొండమ్మ ఉత్సవ విగ్రహం, అమ్మవారి పాదాలను శతకంపట్టులో కొలువుతీర్చే తంతుతో మూడు రోజుల ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. జిల్లా కలెక్టర్ టి.నిషాంతి ఉత్సవ విగ్రహం, ఉత్సవాల అధ్యక్షురాలు గిడ్డి ఈశ్వరి తల్లిగరగను తలకెత్తుకుని ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ టి.శ్రీపూజ, ఆలయ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, తదితరులు అమ్మవారి విగ్రహాన్ని, పాదాలు, తల్లి గరగలను తలకెత్తుకున్నారు. ఆలయం నుంచి భారీ ఊరేగింపుతో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని, పాదాలు, తల్లి గరగలను శతకంపట్టు వరకు తీసుకువచ్చి అక్కడ కొలువుతీర్చారు. ఊరేగింపులో అమ్మవారి విగ్రహాన్ని, పాదాలను తాకేందుకు భక్తులు ఎగబడ్డారు. ఊరేగింపు అగ్ర భాగాన అమ్మవారికి ప్రీతిపాత్రమైన డప్పుల వాయిద్యాలు, గరగర, వివిధ వేషధారణ నృత్యాలు, కేరళ ఓనం బ్యాండ్‌ను ఏర్పాటు చేశారు. పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ అమిత్‌బర్దార్, ఏఎస్పీ నవజ్యోతిమిశ్రా పర్యవేక్షణలో జిల్లాలోని పలువురు సీఐలు, ఎస్ఐలు సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. తొలి రోజు ఊరేగింపులో రెట్టింపుగా భక్తులు పాల్గొన్నారు.

### శతకంపట్టులో ప్రత్యేక పూజలు

ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు ఆదివారం శతకంపట్టులో కొలువు తీరిన మోదకొండమ్మకు అధిక సంఖ్యలో భక్తులు పూజలు చేశారు. మూడు రోజుల పాటు ప్రత్యేకంగా ఇక్కడే పూజలు నిర్వహిస్తారు. ఉత్సవాలు ఆఖరి రోజు మంగళవారం శతకంపట్టులో ఉన్న అమ్మవారి విగ్రహాన్ని, పాదాలను పట్టణ వీధుల్లో భారీగా ఊరేగించి, తిరిగి ఆలయంలో చేర్చుతారు. వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చే భక్తులు శతకంపట్టులో, ఆలయంలోని అమ్మవారిని దర్శించుకుంటారు. ఉత్సవాలు ప్రారంభ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు దన్నేటిపలాసి సురేశ్‌కుమార్, బూరెడ్డి నాగేశ్వరరావు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటినాయుడు, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలుపర్తి గోవిందరావు, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చకచకా పాలగెడ్డ ఆర్‌వీ నగర్ రోడ్డు పనులు

గూడెంకొత్తవీధి (చైతన్యరథం): అంతర్ రాష్ట్ర పాలగెడ్డ-ఆర్‌వీనగర్ రహదారి నిర్మాణాలు ఊపందుకున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పాలగెడ్డ-ఆర్‌వీనగర్ రహదారి అత్యంత అధ్వానంగా తయారైంది. దీంతో ఈ మార్గంపై ప్రయాణించే ప్రజలు తీవ్ర అవస్థలు పడేవారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల్లో ప్రయాణికులు సర్కస్ ఫీట్లు చేసేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ రోడ్డుపై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి పాలగెడ్డ-ఆర్‌వీనగర్ రహదారి 43.6 కిలోమీటర్ల నిర్మాణానికి రూ.18.65 కోట్లను విడుదల చేశారు. ఈ రహదారి నిర్మాణాలను ఫిబ్రవరిలో ఆర్అండ్‌బీ అధికారులు ప్రారంభించారు. వర్షాల కారణంగా తొలుత పనుల్లో కొంత జాప్యం జరిగినా ప్రస్తుతం శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే ఆర్‌వీనగర్ నుంచి నూతిబంద వరకు మొదటి లేయర్ తారు రోడ్డును వేశారు. ఇతర ప్రాంతాల్లోను పనులు చురుగ్గా జరుగుతున్నాయి. రెండు నెలల్లో రెండో లేయర్ పనులు పూర్తి చేస్తామని ఆర్అండ్‌బీ ఏఈఈ బి.జయరాజ్ తెలిపారు. తారు రోడ్డు అందుబాటులోకి వస్తుండడంతో ప్రాంతీయ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.





# చౌకబారు కూతలు మానండి

## వైసీపీ నేతల విమర్శలపై ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆగ్రహం

ఆమదాలవలస (చైతన్యరథం): తోటా అక్కివరం ప్రాంత భూములపై కొందరు వైసీపీ నాయకులు చేస్తున్న ఆధారాలు లేని తప్పుడు ఆరోపణలు పై మరియు వైసీపీ పాలనలో జరిగిన బ్లాక్‌మెయిల్ రాజకీయాలు, రియల్ ఎస్టేట్ దందాలు, రైతులపై బెదిరింపుల రాజకీయాలపై కూన రవికుమార్ ఘాటుగా స్పందించారు. "కొత్తరోడ్డు జంక్షన్, అక్కివరం పంచాయతీ, తోటాడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 121లో ఉన్న సుమారు 200 ఎకరాల భూమి జీరాయితీ భూమి అని జిల్లా కోర్టు నుండి సుప్రీంకోర్టు వరకు అన్ని న్యాయస్థానాలు స్పష్టంగా తీర్పులు ఇచ్చాయన్నారు. తహసీల్దార్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్ కౌన్సిల్ వరకు ప్రతి అధికార సంస్థ కూడా ఈ భూములు జీరాయితీ భూములేనని ధృవీకరించిందన్నారు. అయినా కూడా కొంతమంది వైసీపీ నాయకులు రాజకీయ కక్షతో, దోపిడీ ఆశతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు" అని మండిపడ్డారు. బావాజీ మఠంపై జరుగుతున్న ప్రచారాన్ని పూర్తిగా ఖండిస్తూ, "ఇది ఎండోమెంట్స్ శాఖకు చెందిన మఠం కాదు... దేవాదాయ శాఖకు సంబంధించినది కాదు... ఇది ఒక ప్రైవేట్ మఠం. ములక్ దాస్ బావాజీ స్థాపించిన ఈ మఠానికి వారి పూర్వీకుల ఆస్తిని దానంగా ఇచ్చారు. అప్పటి నుండి పదకొండు మంది బావాజీలు పరంపరగా కొనసాగిస్తూ వచ్చారని వివరించారు. ప్రస్తుతం లక్ష్మీదర్ దాస్ బావాజీ పన్నెండవ పీఠాధిపతిగా ఉన్నారు. ఈ భూములు ఏ రాజు ఇచ్చినవో కాదు, సుప్రీంకోర్టే ఈ భూములు బావాజీ వ్యక్తిగత హక్కులలో భాగమని స్పష్టంగా చెప్పింది" అని పేర్కొన్నారు.??"దేశం నలుమూలల నుండి వచ్చే స్వామీజీలు, బావాజీలు, సన్యాసులకు వసతి కల్పించడం, హిందూ ఆచారాలను ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చేయడం కోసం ఈ భూములు తరతరాలుగా ఉపయోగపడుతున్నాయి. ఇది గుడి ఆస్తి కాదు... బావాజీ సొంత హక్కుల ఆస్తి" అని స్పష్టం చేశారు. కొంతమంది వైసీపీ నేతలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కలిసి రైతులను, బావాజీని బ్లాక్‌మెయిల్ చేయడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. "కొంతమంది దోపిడీ నాయకులు కోట్ల రూపాయల దందాలు చేసేందుకు రైతులను భయపెడుతున్నారు. ప్రభుత్వ అధికారులకు తప్పుడు ఫిర్యాదులు ఇస్తున్నారు. అక్కడ ఇళ్లు కట్టుకున్న సామాన్య ప్రజలను వేధించి డబ్బులు దండుకోవాలని చూస్తున్నారు. సనపల నారాయణరావు లాంటి వ్యక్తులను గూండాల్లా పంపించి నిర్మాణాలు చేసుకునే వారిపై దాడులు చేయిస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై చేస్తున్న ఆరోపణలకు సవాల్ విసురుతూ కూన రవికుమార్ గారు మాట్లాడుతూ, "ఇక్కడే బావాజీ ఉన్నారు... ఇక్కడే రైతులు ఉన్నారు... వారినే అడగండి. నాకు ఒక్క అంగుళం భూమి అయినా ఎవరు ఇచ్చారా? నేను ఎవరినైనా బెదిరించి భూములు లాక్కున్నానా? నా కోసం రోడ్లు వేయించుకున్నానా? నా కుటుంబ సభ్యుల పేరుతో అయినా అక్కడ ఒక్క సెంటు భూమి ఉందని నిరూపించగలరా?" అని ప్రశ్నించారు. "నేను ఆ ప్రాంతానికి వెళ్లిన ప్రతిసారి అక్కడి ప్రజలు 'మాకు రోడ్లు లేవు... కాలువలు లేవు... వర్షం పడితే పిల్లలు స్కూల్‌కు వెళ్లలేని పరిస్థితి' అని లిఖిత పూర్వక వినతులు ఇచ్చారు. గ్రామ సభ పెట్టి తీర్మానం చేసిన తర్వాత ప్రజల కోరిక మేరకు రోడ్లు వేశాం. ఇది నా వ్యక్తిగత ప్రయోజనం కోసం కాదు... ప్రజల అవసరాల కోసం" అని స్పష్టం చేశారు. తాను నియోజకవర్గ అభివృద్ధికి చేసిన పనులను గుర్తుచేస్తూ, "నియోజకవర్గం మొత్తం మీద సీసీ రోడ్లు, బీటీ రోడ్లు వేశాం. గత ప్రభుత్వానికి చేతకాని పనులను పూర్తి చేశాం. గత వైసీపీ ప్రభుత్వం ఒక కిలోమీటర్ కూడా పూర్తి చేయలేని రోడ్లను మేము పూర్తి చేశాం. దాదాపు 78 కిలోమీటర్ల రోడ్లను రూ.800 కోట్లతో అభివృద్ధి చేశాం" అన్నారు."కొత్తరోడ్డు ప్రాంతంలో ఇప్పటివరకు వేసిన సీసీ రోడ్ల ఖర్చు కేవలం నలభై లక్షల రూపాయలు మాత్రమే. ఇంకా మిగిలిన నిధులతో పెండింగ్‌లో ఉన్న రోడ్లను కూడా పూర్తి చేస్తాం. రైతులు తమ అవసరాల కోసం అమ్ముకున్న భూముల్లో వాళ్లే వేసుకున్న కచ్చా రోడ్లను గ్రామస్తుల అభ్యర్థన మేరకు సీసీ రోడ్లుగా మార్చాం. దీనిని కూడా రాజకీయ రంగు పులిమి దుష్ప్రచారం చేయడం దారుణం" అని మండిపడ్డారు.

చైతన్యరథం

# గిరిజన ఉత్సవంలో కలెక్టర్ నిషాంతి



పాడేరు (చైతన్యరథం): అందరి సహకారంతో మోదకొండమ్మ ఉత్సవాలు (గిరిజనఉత్సవం) విజయవంతమవుతున్నాయని జిల్లా కలెక్టర్ టి.నిషాంతి అన్నారు. గిరిజన ఉత్సవం పేరిట ఆదివారం రాత్రి స్థానిక కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ఢంకా వాయించి లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సవాల విజయవంతానికి అధికారులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు కొన్ని రోజులుగా కృషి చేస్తున్నారన్నారు. ఉత్సవాలకు విచ్చేసే వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ప్రభుత్వ పరంగా ఉత్సవాల నిర్వహణకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి సహకరించారని కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.శ్రీపూజ, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మకత చైర్మన్ వంపూరు గంగులయ్య, ట్రైకార్ డైరెక్టర్ కూడ కృష్ణారావు, తదితరులు మాట్లాడారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి గిరిజన కళాకారులు, విద్యార్థులు వేదికపై తమ ప్రదర్శనలిచ్చారు. ఈకార్యక్రమంలో పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట?ట్రటర్ వి.అభిషేక్, ఐటీడీఏ ఏపీవో ఎం.వెంకటేశ్వరరావు, ఏవో ఎం.హేమలత, టీడబ్ల్యూ డీడీ పీబీకే.పరిమిళ, జిల్లా ఉద్యానవనాధికారి కె.బాలకర్ణ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బీఎస్.నందు, ప్రకృతి వ్యవసాయం జిల్లా మేనేజర్ ఎల్.భాస్కరరావు, సమగ్ర శిక్షణ ఏపీసీ స్వామినాయుడు, స్పైసెస్ బోర్డు సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ బి.కల్యాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా పుట్టినరోజు వేడుకలు

పెనమలూరు (చైతన్యరథం): ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పోరంకి కార్యాలయంలో తెలుగు యువత నాయకుడు మండవ భార్గవ్,పెనమలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోయ ఆనంద్ ప్రసాద్ జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇరువురికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు అంకితభావంతో కృషి చేస్తున్న కోయ ఆనంద్ ప్రసాద్, మండవ భార్గవ్ రాజకీయంగా మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.



# మాడుగుల రోడ్డుకు మహర్దశ


చోడవరం (చైతన్యరథం): చోడవరం, మాడుగుల నియోజకవర్గాల రూపురేఖలు మారనున్నాయి. ఉత్తరాంధ్ర జిల్లాల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాంబిల్లి నుంచి అనకాపల్లి, చోడవరం, మాడుగుల ప్రాంతాలను కలుపుతూ భోగాపురం వరకూ సెమీ రింగు రోడ్డు నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకారం తెలపడంతో ఈ రెండు నియోజకవర్గాలకు మహర్దశ పట్టనుంది. వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో చేపట్టనున్న 102 కిలోమీటర్ల పొడవున సెమీ రింగు రోడ్డు రాంబిల్లి నుంచి అచ్యుతాపురం, అనకాపల్లి, చోడవరం, మాడుగుల నియోజకవర్గాలను తాకుతూ కొత్తవలస మీదుగా విజయనగరం జిల్లా భోగాపురాన్ని కలిపేలా రంగం సిద్ధమైంది. వీఎంఆర్‌డీఏ చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కే అవకాశం ఉందని వీఎంఆర్‌డీఏ అధికారవర్గాల సమాచారం. విశాఖనగరంపై పెరుగుతున్న ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించే దిశగా భవిష్యత్తు అవసరాల దృష్ట్యా చేపడుతున్న ఈ సెమీ రింగు రోడ్డు నిర్మాణంలో నాలుగు నుంచి ఆరు వరుసల వరకు రోడ్డు అభివృద్ధి చేయనున్నట్టు సమాచారం. ప్రస్తుతం ఉన్న రహదారితో పాటు జాతీయ రహదారికి ప్రత్యామ్నాయంగా చేపట్టే సెమీ రింగు రోడ్డు నిర్మాణం వల్ల భవిష్యత్తులో విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతాలన్నింటికీ ప్రధాన జిల్లాలతో మరింత అనుసంధానం ఏర్పడే అవకాశం ఉందని అంటున్నారు. ఇప్పటికే డీపీఆర్ తయారీ దిశగా అడుగులు పడడంతో వచ్చే ఏడాదిలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పట్టాలెక్కే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ సెమీ రింగు రోడ్డు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, ఎలమంచిలి నియోజకవర్గాల్లోని రాంబిల్లి, అచ్యుతాపురం, అనకాపల్లి, కశింకోట, మునగపాక మండలాల మీదుగా, అలాగే చోడవరం మండలం వెంకన్నపాలెం మీదుగా నరసాపురం జంక్షన్ నుంచి, అక్కడ నుంచి కె.కోటపాడు, ఆనందపురం, దేవరాపల్లి మండలాల మీదుగా, విజయనగరం జిల్లా కొత్తవలస, డెంకాడ ప్రాంతాలను కలుపుతూ వెళ్లనున్నట్టు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ఈ సెమీ రింగు రోడ్డు నిర్మాణంతో ఇంతకాలం గ్రామీణప్రాంతంలో వెనుకబాటుతనంలో ఉన్న చోడవరం, మాడుగుల నియోజకవర్గాలకు మహర్దశ పట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. వాస్తవానికి పారిశ్రామిక పరంగా అనకాపల్లి జిల్లా ఇటీవల కాలంలో బాగానే పురోగతి చెందుతున్నది. విశాఖ, విజయనగరం జిల్లాలకు కూడా రహదారి సౌకర్యాలు బాగానే ఏర్పడ్డాయి. అల్లూరి జిల్లా కూడా పర్యాటకపరంగా అభివృద్ధి చెందుతున్నది. అయితే పూర్తిగా గ్రామీణ ప్రాంతంగా ఉండిపోయిన చోడవరం, మాడుగుల నియోజకవర్గాలు మాత్రం రహదారుల పరంగా అభివృద్ధి విషయంలో ఇతర ప్రాంతాలకంటే చాలా వెనుకబడిపోయాయనే చెప్పాలి. కేవలం వ్యవసాయ ఆధారితమైన ఈ రెండు నియోజకవర్గాల్లో రహదారి, రవాణా సౌకర్యాలు లేకపోవడంతో దశాబ్దాల తరబడి ఎదుగూ బొదుగూ లేకుండా ఉండిపోతున్నాయి. ఈ నేపథ్యంలో సెమీ రింగు రోడ్డు ఈ రెండు నియోజకవర్గాలను కలుపుతూ వెళ్లడం ద్వారా భవిష్యత్తులో ఈ ప్రాంతం పారిశ్రామికంగా, వ్యాపారపరంగా కూడా ఇతర ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం చేపట్టే ఈ సెమీ రింగు రోడ్డు వల్ల చోడవరం, మాడుగుల నియోజకవర్గాల తలరాత మారుతుందన్న ఆశలు స్థానికుల్లో చిగురిస్తున్నాయి.

# వైజాగ్‌లో ఘనంగా స్పోర్టెక్ సమ్మిట్' ప్రారంభం

## ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే గణబాబు, కబడ్డీ స్టార్ రాహుల్ చౌదరి

విశాఖపట్టణం (చైతన్యరథం): మారుతున్న కాలానికి అనుగుణంగా క్రీడల్లో అధునాతన సాంకేతికతను జోడించుకున్నప్పుడే అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన ఫలితాలు సాధించగలమని విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ పీజీవీఆర్ నాయుడు (గణబాబు) పేర్కొన్నారు. ఆదివారం విశాఖపట్నంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో " హాబొూ స్పోర్టెక్ సమ్మిట్ " ఘనంగా నిర్వహించబడింది. " ది సైన్స్ బిహైండ్ స్పోర్ట్స్ - పెర్ఫార్మెన్స్ బియాండ్ లిమిట్స్" లి (క్రీడల వెనుక ఉన్న విజ్ఞానం) అనే ప్రధాన ఇతివృత్తంతో జరిగిన ఈ సదస్సుకు మాజీ అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారులైన గణబాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు భారత ప్రసిద్ధ కబడ్డీ స్టార్, ప్రొఫెషనల్ కబడ్డీ ప్లేయర్ బ్రాండ్ అంబాసిడర్ రాహుల్ చౌదరి మరియు బ్యాట్మెంటన్ కోచ్ మురళి కూడా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ... తాము క్రీడలు ఆడే రోజుల్లో ఇలాంటి సాంకేతికత అందుబాటులో లేదని, తాము ఆడిన నేషనల్స్ లేదా ఫైనల్ మ్యాచ్‌ల వీడియోలు, కనీసం ఫొటోలు కూడా ఇప్పుడు చూసుకునే అవకాశం లేదని గుర్తుచేసుకున్నారు. కానీ ప్రస్తుత రోజుల్లో ఒక ప్లేయర్ లేదా టీమ్ ప్రదర్శనను



మెరుగుపరచడానికి, వారిలోని లోపాలను సరిదిద్దడానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ఎంతగానో తోడ్పడుతుందని చెప్పారు. వైజాగ్ యువకుడు రిషి ప్రారంభించిన 'హాబొూ' అనే స్టార్టప్ సంస్థ ద్వారా క్రీడాకారుల బలాలు, బలహీనతలను వీడియోల రూపంలో విశ్లేషించి, వారి లోపాలను సరిదిద్దేందుకు ఒక అద్భుతమైన వేదికను కల్పించారని అభినందించారు. ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షునిగా తనకున్న క్రీడా అనుభవాన్ని పంచుకుంటూ.. యువ అథ్లెట్లకు సైన్స్, డేటా సరైన ఫోకస్ ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. వైజాగ్ నగరంలో ఇలాంటి సాంకేతిక క్రీడా సదస్సులు నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. క్రీడాకారుల ప్రదర్శనను మెరుగుపరచడం, గాయాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం క్రీడల్లో సైన్స్ ప్రాధాన్యతను వివరించడమే లక్ష్యంగా సాగిన ఈ సదస్సుకు నగరంలోని పలువురు క్రీడాకారులు, కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



తెలుగు యువత ఆధ్వర్యంలో మై టీడీపీ యాప్‌లో నియోజకవర్గ పరిధిలో మొదటి పది ర్యాంకులు సాధించిన వారికి కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రదానం

## పొదిలి ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన

### పాల్గొన్న మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి





మార్కాపురం (చైతన్యరథం): శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి, శంకర కంటి ఆసుపత్రి, పెదకాకాని, గుంటూరు, జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరం పొదిలి పట్టణంలోని పెద్ద బస్టాండ్ సెంటర్లో జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరంలో419 మందికి కంటి పరీక్షలు డాక్టర్లు నిర్వహించగా వారిలో 156 మందికి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజుల నుంచి ఈ ఉచిత కంటి వైద్య శిబిరం గురించి ప్రచారం నిర్వహించామని ఈ ప్రచారానికి మంచి స్పందన లభించిందని అన్నారు. ఆపరేషన్లు అవసరమైన వారు ఎవరు భయపడకుండా ఉండాలని శంకర కంటి ఆసుపత్రి యాజమాన్యం మంచి వైద్యం అందిస్తారని అన్నారు. ఈ ఆపరేషన్లు మొత్తం ఉచితంగా నిర్వహిస్తారని భోజనం రవాణా ఖర్చులు కూడా పేషెంట్లు చెల్లించవలసిన అవసరం ఉండదని మొత్తం ఉచితంగానే ఆపరేషన్ నిర్వహిస్తారని అన్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీగా స్పందన లభించింది. అనంతరం పొదిలి మండలానికి చెందిన స్వచ్ఛరథం కూడా శాసనసభ్యులు వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో పొదిలి కొనకలమిట్ల మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

గిద్దలూరు (చైతన్యరథం): గిద్దలూరు నియోజకవర్గం, క్రిష్ణంశెట్టి పల్లి పంచాయతీ పరిధిలోని పెద్దచెరువు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం , మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 13 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణులకు, బాలింతలకు చిన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ, వారి ఆరోగ్య సంరక్షణలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. నూతన భవన నిర్మాణంతో స్థానిక పిల్లలకు, తల్లులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటుగా మండల నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్దచెరువు గ్రామ ప్రజలు తదితరులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.



గిద్దలూరు నియోజకవర్గం, క్రిష్ణంశెట్టిపల్లి , దిగువమెట్ట పంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు గ్రామంలో రూ. 30 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అంతర్గత రోడ్లను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు.



## ఎన్టీఆర్ భవన్ నుండి వర్చువల్‌గా మహానాడు

# సీఎం చంద్రబాబు అడుగుజాడల్లో నడుద్దాం

### కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపు

కోవూరు (చైతన్యరథం): ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ సూచనల మేరకు దేశవ్యాప్తంగా పొదుపు చర్యలు చేపట్టాలి అనే ఉద్దేశంతో ప్రధాని అడుగు జాడల్లో నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందడుగు వేశారని, మన రాష్ట్రం నుంచే పొదుపు ఉద్యమం మొదలు అవ్వాలి అనే ఆలోచన చాలా గొప్పదని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో కాని రాష్ట్రంలో కాని సంక్షోభం ఏర్పడుతుందని ఆలోచన వస్తే ఆ విపత్తు నుండి రాష్ట్రాన్ని కాపాడుకునే పరిస్థితిలో ప్రజల సంక్షేమాన్ని కోరి, మొట్ట మొదటిగా స్పందించే వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆ పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ప్రస్తుత తరుణంలో దేశం లో జరుగుతున్న అనేక పరిస్థితులను రానున్న సంక్షోభాన్ని గుర్తించిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా ప్రయోజనాల కోసం దేశ అభివృద్ధి కోసం తీసుకున్న ముందస్తు పొదుపు చర్యలు చేయాలి అనే ఆలోచనా విధానం మన దేశానికి ఎంత గానో ఉపయోగం అన్నారు. మన రాష్ట్ర ఉపయోగాలను మన రాష్ట్ర అభివృదే లక్ష్యంగా పనిచేసే మన సీఎం నారా చంద్ర బాబు నాయుడు ఎప్పుడు దేశానికి ఆదర్శంగా నిలవటంలో ముందుంటారు అని ఈ సందర్భంగా తెలియజేసారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం అనేక విషయాలని దృష్టిలో పెట్టుకొని పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో వర్చువల్‌గా చేయాలి అని నిర్ణయం తీసుకోవటం ముఖ్యమంత్రి దార్శనికత స్పష్టంగా తెలియజేస్తుందన్నారు... చెప్పడమే కాదు ఆచరించడం కూడా సీఎం చంద్రబాబు గొప్పతనం అన్నారు. నెల్లూరు జిల్లా కొవూరు నియోజకవర్గంలో మహానాడు నిర్వహించాలి అని నిర్ణయం తీసుకున్న తర్వాత పసుపు పండుగ చేసే బాగ్యం దక్కినందుకు జిల్లా నాయకులు అందరం చాలా సంతోషించామన్నారు. ఐనప్పటికీ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా సీఎం తీసుకున్న నిర్ణయాన్ని తాము అందరం పాటిస్తున్నామన్నారు. పొదుపు చర్యలో భాగంగా మహానాడును హైబ్రిడ్ పద్ధతిలో పొదుపు మహానాడుగా జరపాలని మన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల మైన తాము అంతా ఏకీభవిస్తున్నామన్నారు. నెల్లూరులో మూడు రోజులు నిర్వహించ తలపెట్టిన మహానాడు స్థానంలో మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ నెల 27,28 తేదీల్లో మహానాడు హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించుకోబోతున్నామన్నారు.. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భవన్లో స్టేజ్ ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా 1845 క్లష్టర్లలో స్క్రీన్‌లు ఏర్పాటు చేసుకొని మహానాడు ను పొదుపు పండుగగా నిర్వహించుకోనున్నామన్నారు. ఎన్టీఆర్ భవన్ నుండి పొలిట్ బ్యూరో సభ్యులు, నియోజకవర్గం నుంచి ఆన్లైన్ విధానంలో మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు మహానాడు కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేసుకుంటున్నామన్నారు. తీర్మానాలతో సహా ఇతర అన్ని అంశాల్లోనూ మహానాడు విధానాలను పాటిస్తూ నిర్వహించుకోనున్నామన్నారు..తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, కుటుంబ సభ్యులు అందరూ అధిష్టానం సూచనల మేరకు మహానాడులో పాల్గొని విజయవంతం చేయాలన్నారు..రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా లో మహానాడు నిర్వహించాలి అని చెప్పిన గత 15 రోజుల నుండి నెల్లూరు జిల్లా నాయకులు, కార్యకర్తలు కోవూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ తమ బాధ్యతగా బావించి నిరంతరం కష్టపడి పని చేసిన అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు..మహానాడు నిర్వహణకు జాతీయ తెలుగు దేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటు యువనాయకులు నారా లోకేష్ గారు ఎప్పుడు అవకాశం కల్పించిన మేము అందరం సంసిద్ధంగా ఉంటాము అని తెలియజేసుకుంటున్నామన్నారు. మహానాడు కోవూరులో నిర్వహించ కుంటున్నా మని నియోజక వర్గ ప్రజలు ఎంతో సంతోషించారన్నారు.. త్వరలో సీఎం చంద్రబాబను కోవూరుకు తీసుకువస్తామన్నారు.. అదే విధంగా కోవూరు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తామన్నారు.



# టీడీపీలోకి వంద వైసీపీ కుటుంబాలు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కడమ జిల్లా టీడీపీ అధ్యక్షుడు భూపేన్ సుబ్బరామిరెడ్డి**

జమ్మలమడుగు (చైతన్యరథం): నియోజకవర్గంలోని పెద్దముడియం మండలం పెద్దముడియం గ్రామంలో వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ లోకి సుమారు 100 కుటుంబాలను కడప తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామానుజన్ రెడ్డి, కాశీ విశ్వనాథరెడ్డి, భాస్కర్ రెడ్డి, బాబయ్య, హుస్సేన్, దస్తగిరి, భాష, వీరభద్రుడు, షామీర్, రోషి రెడ్డి, చంద్రారెడ్డి, హరి, రంగారెడ్డి, రామచంద్రుడు, రమణ, సాయి, శివారెడ్డి, సుధాకర్, బాబు, మధు, అహ్మద్ బాషా, భరత్ సాయిరాం , రామ సుబ్బారెడ్డి, అమీర్, ఆలీ, మధుసూదన్ రెడ్డి, తదితరులు పార్టీలు చేరినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజలకు చేరుతున్న సంక్షేమ పథకాల అమలు తీరుకు ఆకర్షితులమై కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని. ఈ పార్టీలో భాగస్వామ్యులైనందుకు మాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, అబ్జర్వర్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, రామ సుబ్బారెడ్డి, అమర్నాథరెడ్డి, హుస్సేన్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రాణా ప్రతాప్ రెడ్డి, దస్తగిరి, భాష పాల్గొన్నారు.

# టాపర్లకు మంత్రి టీజీ ప్రత్యేక విందు

కర్నూలు (చైతన్యరథం): నియోజకవర్గంలో పదో తరగతిలో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు మంత్రి టీజీ భరత్ గుప్తా ప్రత్యేక విందు ఇచ్చారు. టాప్-5లో నిలిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. కర్నూలులోని తన ఇంటికి వారిని ఈరోజు (ఆదివారం) లంచ్‌కు ఆహ్వానించారు మంత్రి టీజీ భరత్. ఈ సందర్భంగా పిక్కిలి లిఖిత (593), పింజరి గిరీష (591), మీసాల మేఘన (587), గాజుల రోహిత (582), కురువ మల్లికార్జున (581)ను అభినందించారు. వారి కుటుంబ నేపథ్యం సహా బాగోగులు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులోనూ ఇదే విధంగా కష్టపడి చదవాలని, మంచి మార్కులు సాధించాలని మంత్రి భరత్ సూచించారు. మంత్రి నారా లోకేశ్ ఎంతో కృషి చేస్తూ విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొస్తున్నారని చెప్పారు. లోకేశ్ ఆలోచనా విధానం వల్లే విద్యార్థులు మంచి మార్కులు సాధించారని టీజీ భరత్ చెప్పుకొచ్చారు. కాగా, మంత్రి తమను ఇంటికి పిలవడంపై విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. టీజీ భరత్‌తో కలిసి భోజనం చేయడంపై ఉప్పొంగిపోయారు. ఉన్నత చదువుల్లోనూ ఇలాగే కష్టపడి చదివి తల్లిదండ్రులకు, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకొస్తామని మంత్రి భరత్‌కు హామీ ఇచ్చారు.



# అంతర్జాతీయ ఎయిడ్స్ నిర్మూలన దినంలో కొవ్వొత్తుల ర్యాలీ



మార్కాపురం (చైతన్యరథం): హెచ్ఐవీ, ఎయిడ్స్ నిర్మూలనకు ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలిసికట్టుగా పని చేయాలని కలెక్టర్ ఎం.విజయ సునీత అన్నారు. అంతర్జాతీయ ఎయిడ్స్ నిర్మూలన దినాన్ని పురస్కరించుకుని పట్టణంలో ఆదివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీని కలెక్టర్ విజయ సునీత జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారి కారణంగా మరణించిన వారిని స్మరించుకుని, బాధితులకు సంఘీభావం తెలిపి సమాజంలో అవగాహన పెంపొందించాలన్నారు. బాధితులపై సమాజంలో ఉన్న అపోహలు, ముద్రలు, వివక్షను తొలగించాలన్నారు. వారిని మానవతా దృక్పదంతో చూడాలన్నారు. కొవ్వొత్తుల అవగాహన ర్యాలీ కంభం సెంటర్ నుంచి కోర్టు సెంటర్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.వెంకటశివరామిరెడ్డి, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ కె.రాహుల్, సీహెచ్‌వో నాగేంద్రరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోనే 'రోల్ మోడల్'గా నెల్లూరు

**మోదీ, బాబు బాటలో మంత్రి నారాయణ ప్రోటోకాల్‌కు స్వస్తి**

నెల్లూరు (చైతన్యరథం): ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు బాటలో నడుస్తూ మంత్రి నారాయణ నెల్లూరులో కాన్వాయి, ప్రోటోకాల్ హంగులు లేకుండా సాదాసీదాగా ఒకే వాహనంలో పర్యటించి సామాన్యుడిలా ప్రజలతో మమేకమయ్యారు. ఆదివారం 3వ డివిజన్ సాదావారి పాలెంలో 24 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రైన్ పనులకు ఆయన శంకుస్థాపన చేసారు. సాదావారిపాలెం లో వీధి వీధి తిరుగుతూ స్థానికులను ఆప్యాయంగా పలకరించిన మంత్రి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆత్మకూరు బస్టాండు వద్ద 28.5 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. దాతల సహకారంతో కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను వీఆర్‌సీ తరహాలో ఆధునీకరిస్తూ, పేద పిల్లలకు విద్యను ఆస్తిగా ఇచ్చే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు.. నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేసి దోమలు లేని నగరంగా మారుస్తామని, కాలువల ఆధునీకరణ ద్వారా నగరానికి ముంపు ముప్పు తప్పిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం అవకతవకలకు పాల్పడి, అస్తవ్యస్త పాలనతో పరిశ్రమలను వెనక్కి పంపేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేసిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పరిశ్రమల స్థాపనతోనే అభివృద్ధి సాధ్యమనే నిజాన్ని గత పాలకులు విస్మరించారని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు, యువనేత లోకేశ్ పరిశ్రమల స్థాపనపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. దేశంలోకి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో ఏకంగా 25 శాతం పెట్టుబడులను ఆంధ్రప్రదేశ్‌కే తీసుకువచ్చారని వెల్లడించారు. ఇప్పుడిప్పుడే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా నెరవేరుస్తామని పునరుద్ఘాటించారు. ప్రస్తుతం నెల్లూరులో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని, భవిష్యత్తులో ఈ నగరాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలుపుతామని పేర్కొన్నారు. అనంతరం మంత్రి నారాయణ జేమ్స్ గార్డెన్ లో ఇటీవలే ప్రారంభించిన భాస్కర్ ఆర్థోపెడిక్ ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన అధునాతన వైద్య పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మేయర్ సుజాత అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ లెక్కల వెంక రెడ్డి, 3వ డివిజన్ కో-క్లస్టర్ శైలజ, ప్రెసిడెంట్ విజయమ్మ,, వైస్ ప్రెసిడెంట్ గోవర్ధన్, యూనిట్ ఇన్‌చార్జ్ గొట్టిపాటి కృష్ణ, 45వ డివిజన్ ప్రెసిడెంట్ సుజన్, క్లస్టర్ ఇంచార్జ్ యశ్వంత్, కో-క్లస్టర్ ఇంచార్జ్ డాక్టర్ పోకల రవి, నాయకులు శ్రీనివాసులు రెడ్డి , మహేష్ స్థానిక టిడిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి రాధా నాకు సొంత అన్నంటే ఎక్కువ

**దర్శి టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**



దర్శి (చైతన్యరథం): కురిచేడు మండలం, బోధనంపాడు గ్రామం లో ఆదివారం సాయంత్రం కాపు సోదరులు ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయలు, స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహాలను దర్శి టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, వంగవీటి రాధాకృష్ణ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐతీ. లక్ష్మీ మాట్లాడుతూ వంగవీటి రాధా నాకు సొంత అన్న లాంటివాడు కష్టకాలంలో నాకు అండగా ఉన్నారు. నా ఎన్నికల్లో ముందుండి ప్రచారం చేశారు. నాకెప్పుడూ అండదండగా నిలుస్తారు. అందుకే దర్శి ప్రాంతం అన్న, దర్శి ప్రజలన్నా ముందుంటారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అనేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయన చూపుతున్న అభిమానం అండదండలు నేను ఎప్పటికీ మర్చిపోలేను. అన్నారు. శ్రీకృష్ణదేవరాయలు విజయనగర సామ్రాజ్య ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన సార్వభౌముడని కొనియాడారు. పేదల పాలిటి పెన్నిధి మనసున్న నేత వంగవీటి రంగా పేదల కోసం పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడే మహోన్నత నాయకుడన్నారు. రంగా ఆశయాలను కొనసాగించడం అంటే సమాజ అభివృద్ధికి మనం కూడా నడుంబిగించడమే వారిని స్ఫూర్తిగా తీసుకొని మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు కలిసికట్టుగా ముందుకు వెళ్లాలి అభివృద్ధి సమాజాన్ని నిర్మించుకోవాలి. వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేయాలి. అందులో భాగంగానే మన రెండేళ్ల కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖమాత్యులు నారా లోకేష్ బాబు నిరంతరం కృషి చేస్తూ ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. అభివృద్ధిని అడ్డుకున్న ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. రెండేళ్లలో మన ప్రభుత్వం పాలనను గాడిలో పెట్టి అభివృద్ధితో ముందుకు వెళు తున్నామన్నారు.

## మూడు రాష్ట్రాల్లో గెలుపుపై

# బీజేపీ విజయోత్సవ వేడుకలు

న్యూజెర్సీ: భారతీయ జనతా పార్టీ పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో సాధించిన చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకొని, ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ- యుఎస్ఏ ఆధ్వర్యంలో న్యూజెర్సీ రాష్ట్రంలోని ఎడిసన్ నగరంలో ఉన్న రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్‌లో ఘన విజయోత్సవ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రై-స్టేట్ ప్రాంతం నుండి 600 మందికి పైగా భారతీయ అమెరికన్లు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ తొలిసారి సాధించిన చారిత్రాత్మక విజయంతో పాటు, అసోంలో వరుసగా మూడోసారి పుదుచ్చేరిలో రెండోసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం పట్ల సభలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ప్రతి ఫలితాన్ని సభికులు ఘన చప్పట్లతో స్వాగతించారు.




భారత పార్లమెంట్ సభ్యులు మయాంక్ నాయక్ జూమ్ ద్వారా సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా జీ నాయకత్వంలో బీజేపీ ఎన్నో సంవత్సరాల పాటు కృషి చేసి ఈ విజయాన్ని సాధించిందని ఆయన పేర్కొన్నారు. అమర్ గోస్వామి ఆయనను సభకు పరిచయం చేశారు. ఆఫ్ బీజేపీ-యుఎస్ఏ అధ్యక్షులు డా. అడపా ప్రసాద్ మాట్లాడుతూ, "భారత భద్రత - సమగ్రత దృష్ట్యా బెంగాల్, అసోం విజయాలు ఎంతో కీలకం" అని అన్నారు. భారతీయ జనసంఘ స్థాపకుడు డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గారి 75వ వార్షికోత్సవ సంవత్సరంలో బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. అలాగే కేరళలో కూడా బీజేపీ ఓట్ల శాతం మరియు స్థానాల్లో మంచి పురోగతి సాధించిందని, వచ్చే ఎన్నికల్లో అక్కడ కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆఫ్ బీజేపీ-యుఎస్ఏ ప్రధాన కార్యదర్శి వాసుదేవ్ పటేల్ మాట్లాడుతూ, "ఇది ఎంతో మధురమైన విజయం. అనేక సంవత్సరాలుగా బీజేపీ కార్యకర్తలు నేలస్థాయిలో చేసిన కఠోర శ్రమకు భారత ప్రజలు ఇచ్చిన గౌరవం ఇది" అని అన్నారు. ఆఫ్ బీజేపీ-యుఎస్ఏ పూర్వ అధ్యక్షులు క్రిష్ణారెడ్డి అనుగుల మాట్లాడుతూ అమెరికా లో వర్కింగ్ డే అయినప్పటికీ సుమారు 600 మందికి పైగా భారతీయ అమెరికన్లు హాజరయ్యారు అంటే చారిత్రాత్మక విజయం మీద ప్రజలు చాలా సంతోషాన్ని ఈ విధముగా తెలిపారు. ఆఫ్ బీజేపీ-యుఎస్ఏ తెలంగాణ చాప్టర్ కన్వీనర్ విలాస్ రెడ్డి జంబుల మాట్లాడుతూ తెలంగాణలో కూడా బీజేపీ ప్రభుత్వం రావాలని , డబల్ ఇంజిన్ సర్కారు రావాలని కోరుతూ, దీని కోసం మోడీ గారి సభ హైదరాబాద్ లో విజయవంతముగా జరగడాన్ని అభినందిస్తూ, తెలంగాణ చాప్టర్ కమిటీ వాలంటీర్ లు కృషి చేస్తున్నారు అని తెలిపారు.

సభలో పలువురు వక్తలు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీజీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా జీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ నాయకత్వాన్ని ప్రశంసించారు. పార్టీ బలోపేతానికి వారి వ్యూహాత్మక నాయకత్వం మరియు క్షేత్రస్థాయి నిర్వహణ ప్రధాన కారణమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కమ్యూనిటీ నాయకులు మరియు సేవకులు కృష్ణారెడ్డి అనుగుల, జయేష్ పటేల్, చరణ్ సింగ్, ఆల్బర్ట్ జసాని,హెచ్.ఆర్.షా, డా.సుధీర్ పారిఖ్, పీయూష్ పటేల్,శ్రీమతి కల్పనా శుక్లా, శ్రీమతి దీప్తి జాని, ప్రదీప్ కట్ట, శ్రీమతి సుమారెడ్డి, విలాస్ జంబుల, అరవింద్ పటేల్, అమిత్ పాండే, ఆనంద్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విందు ఏర్పాటు చేశారు. పశ్చిమ బెంగాల్ విజయాన్ని పురస్కరించుకొని బెంగాలీ ప్రత్యేక వంటకం "జాల్‌మురి" వడ్డించగా, చారిత్రాత్మక విజయానికి గుర్తుగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.

## అశోక్ చింతకుంటకు టిఫాస్ ఉగాది పురస్కారం



న్యూజెర్సీ: న్యూజెర్సీలో ఇటీవల జరిగిన తెలుగు కళాసమితి ఉగాది వేడుకల్లో ప్రముఖ రంగస్థల కళాకారుడు, కమ్యూనిటీ ప్రముఖులు అశోక్ చింతకుంటకు ఉగాది పురస్కారాన్ని అందజేశారు. రంగస్థలం కేటగిరీకి సంబంధించి ఈయనకు ఈ పురస్కారం లభించింది. ఈ వేడుకల్లో అశోక్ చింతకుంట శ్రీ కృష్ణరాయబారం దృశ్యనాటికలోని పద్యాలను పాడి అందరినీ రంజింపజేశారు. అశోక్ చింతకుంట, ఆయన సతీమణి శ్రీమతి మాధవి సోలేటి దంపతులు తెలుగు సంఘాలు జాతీయ, ప్రాంతీయ స్థాయిలో నిర్వహించే వేడుకల్లో పౌరాణిక ప్రదర్శనలను చేస్తూ అందరినీ ఆకట్టుకుంటున్నారు. అశోక్ చింతకుంటకు ఉగాది పురస్కారం లభించడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

## జూన్ 17న టిటిఏ మెగా సంబరాలు

నార్త్ కరోలినా: ఉత్తర అమెరికాలో ప్రతిష్టాత్మకంగా జరగనున్న తెలంగాణ అమెరికా తెలుగు సంఘం (TTA) మెగా కన్వెన్షన్ 2026కు 'అద్వితి గ్రూప్' (Advithri Group) మెగా స్పాన్సర్‌గా ముందుకు వచ్చింది. జూలై 17 నుండి 19 వరకు నార్త్ కరోలినాలోని షార్లెట్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ మహాసభలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. తెలుగు సంస్కృతిని, సంప్రదాయాలను అంతర్జాతీయ వేదికపై ప్రతిబింబించేలా నిర్వహించే ఈ వేడుకకు అద్విత్రి గ్రూప్ అందిస్తున్న సహకారం పట్ల టీటీఏ బృందం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులకు టీటీఏ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.

### కార్యక్రమ వివరాలు..

వేదిక: షార్లెట్ కన్వెన్షన్ సెంటర్, NC
తేదీలు: జూలై 17 - 19, 2026
టికెట్ల కోసం: www.ttaconvention.org వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

### మహాసభల పర్యవేక్షణ..

టీటీఏ ప్రెసిడెంట్ నవీన్‌రెడ్డి మల్లిపెద్ది, కన్వీనర్ ప్రవీణ్ చింత, కోఆర్డినేటర్లు నరేన్ దేవరపల్లి, శేఖర్‌రెడ్డి కుంటియెల్లన్నగారి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఈ మహాసభల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

దేశవ్యాప్తంగా ఉన్న భారతీయ కుటుంబాలందరినీ ఏకం చేస్తూ, గర్వించదగ్గ రీతిలో ఈ వేడుకలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సంస్కృతి, సేవే లక్ష్యంగా సాగే ఈ భారీ వేడుకలో అందరూ భాగస్వాములు కావాలని టిటిఏ కోరింది.




## జులై 25న షార్లెట్‌లో వాలీబాల్, త్రో బాల్ టోర్నమెంట్

షార్లెట్: తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ షార్లెట్ ఏరియా(TAGCA) కమ్యూనిటీ స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో జూలై 25, 2026న భారీ ఎత్తున వాలీబాల్, త్రోబాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తోంది. "కలిసి ఆడదాం - కలిసి ఎదుగుదాం" అనే నినాదంతో ఇండియన్ ట్రైల్‌లోని 'కరోలినా కోర్ట్స్' వేదికగా ఈ పోటీలు జరగనున్నాయి.




### కార్యక్రమ వివరాలు..

శనివారం ఉదయం 7:00 గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకలో క్రీడలతోపాటు వినోద కార్యక్రమాలు, డీజే, పిల్లల కోసం ప్రత్యేక ఆటలు, రుచికరమైన భారతీయ భోజన వసతి ఏర్పాటు చేశారు.

### రిజిస్ట్రేషన్ వివరాలు..

జట్టు రిజిస్ట్రేషన్ ఫీజు $250 కాగా, ప్రతి టీమ్‌లో గరిష్టంగా 10 మంది సభ్యులకు అవకాశం ఉంటుంది. మరిన్ని వివరాలకు, రిజిస్ట్రేషన్ కోసం ఈ క్రింది ప్రతినిధులను సంప్రదించవచ్చు.

రఘు అల్లూరి (Raghu Alluri): +1 (803) 984-1316

శశి మజ్జి (Shashi Majji): +1 (704) 493-2328

కల్యాణి చలసాని (Kalyani Chalasani): +1 (704) 671-8044

షార్లెట్ పరిసర ప్రాంతాల్లోని తెలుగు వారందరూ ఈ క్రీడా పండుగలో పాల్గొని దిగ్విజయం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# భారత్ చేరుకున్న మరో ఎల్‌పీజీ ట్యాంకర్




ఢిల్లీ: మరో ఎల్‌పీజీ ట్యాంకర్ భారత్‌కు తాజాగా చేరుకుంది. 23 వేల టన్నుల ఎల్‌పీజీ గ్యాస్‌తో వచ్చిన ట్యాంకర్ గుజరాత్‌లోని కాండ్లా పోర్టుకు చేరుకుంది. మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉన్న ఈ ట్యాంకర్ మే 13న హర్మూజ్ జలసంధిని దాటినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మరోవైపు, పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు ధరలు పెరగడంతో భారత్‌పై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. దేశీయంగా ఇంధన ధరలు పెరగడంతో ఆహార ఉత్పత్తుల ధరలు కూడా పెరిగాయి. కమర్షియల్ సిలిండర్ ధరల పెంపుతో పలు రెస్టారెంట్లలో ఆహారాల ధరలు 47 శాతం మేర పెరిగినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్లిష్ట పరిస్థితుల్లో దేశంలోని ఫారెక్స్ నిల్వలు కాపాడుకునేందుకు ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చారు. ఇంధన వినియోగంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ శుక్రవారం ప్రధాని మోదీ యూఏఈలో పర్యటించారు. దేశీయంగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వల పెంపు, రక్షణ రంగం సహకారం, దీర్ఘకాలిక ఎల్‌పీజీ సరఫరా దిశగా పలు ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

## ఐ లవ్ యూ రాసి కాంగ్రెస్ ఆఫీసులో చోరీ

**- 70కి పైగా వాష్‌రూమ్ నల్లాలతో పరార్**

**- అంబికాపూర్‌లో మూడోసారి ఘటన**

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపూర్ నగరంలో ఒక వింత దొంగతనం వెలుగు చూసింది. దొంగలకు స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం 'రాజీవ్ భవన్' పై వింత అనుబంధం ఏర్పడినట్లుంది. ఎందుకంటే ఆ కార్యాలయంలో వరుసగా మూడోసారి చొరబడిన దొంగలు.. వాష్‌రూమ్‌లలో ఉన్న దాదాపు 73 స్టీల్ నల్లాలు, ఇతర ప్లంబింగ్ ఫిట్టింగులను ఎత్తుకెళ్లారు. అంతటితో ఆగకుండా వెళుతూ వెళుతూ అక్కడి నేలపై పేరుకుపోయిన దుమ్ములో చేత్తో 'ఐ లవ్ యూ అంబికాపూర్' అని రాసి మరీ పరారయ్యారు. నగరంలోనే అత్యంత రద్దీగా ఉండే వీఐపీ జోన్‌గా భావించే గాంధీ చౌక్ ప్రాంతంలోని కాంగ్రెస్ ఆఫీసులో శుక్రవారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. శనివారం ఉదయం ఆఫీసు తెరిచిన సిబ్బంది వాష్‌రూమ్‌ల పరిస్థితి చూసి షాక్‌కు గురయ్యారు. బేసిన్లు పగిలిపోయి, ఫ్లష్ సిస్టమ్స్ ధ్వంసమై, గోడలకు ఉండాల్సిన నల్లాలు మాయమై పైపులు మాత్రమే వేలాడుతూ కనిపించాయి.



**పోలీసులకు బహిరంగ సవాల్**

ఈ వింత చోరీపై కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ పాఠక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీవ్ భవన్‌లో ఇలాంటి దొంగతనం జరగడం ఇది మూడోసారి అని ఆయన పేర్కొన్నారు. నేలపై 'లవ్ యూ' అని రాసి వెళ్లడం.. స్థానిక పోలీసు యంత్రాంగాన్ని, శాంతిభద్రతల పరిస్థితిని బహిరంగంగా ఎగతాళి చేయడమేనని విమర్శించారు.

# నీట్ పేపర్ లీక్ ఎలా జరిగిందంటే?

**• సీబీఐ అధికారులు కీలక సమాచారం సేకరణ**




ఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ 2026 పేపర్ లీక్ కేసులో షాకింగ్ వివరాలు బయటకు వస్తున్నాయి. పరీక్షా వ్యవస్థలోనే ఉన్న 'ఇన్‌సైడర్లు' ప్రశ్న పత్రాన్ని బయటకు లీక్ చేసి, మధ్యవర్తుల ద్వారా దేశంలోని పలుచోట్ల విద్యార్థులకు విక్రయించినట్లు సీబీఐ అధికారులు గుర్తించారు. ఎన్‌టీఏ నియమించిన నిపుణులు కొందరు ఈ లీకేజ్ వెనుక కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. పుణెకు చెందిన బోటనీ టీచర్ మనీషా మందారే, కెమిస్ట్రీ లెక్చరర్ పీవీ కులకర్ణి పేర్లు ఈ కేసులో ప్రధానంగా వినిపిస్తున్నాయి. వీరు పరీక్షకు సంబంధించిన ప్రశ్నలను ముందుగానే సేకరించి బయటకు పంపినట్లు సీబీఐ అనుమానిస్తోంది. పరీక్ష ప్రశ్నపత్రాన్ని మొదట చేతితో రాసి తర్వాత స్కాన్ చేసి పీడీఎఫ్ రూపంలో పంపినట్లు విచారణలో వెల్లడైంది. 'గెస్ పేపర్' పేరుతో సుమారు 400 ప్రశ్నల సెట్‌ను విద్యార్థులకు అందించారు. అందులో అసలు పరీక్షలో వచ్చిన బయాలజీ, కెమిస్ట్రీ ప్రశ్నలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ప్రశ్నపత్రాలను అందించేందుకు భారీ మొత్తాలు వసూలు చేసినట్లు సమాచారం. ఒక్కో మధ్యవర్తి నుంచి రూ.10-25 లక్షల వరకు వసూలు చేసినట్లు సీబీఐ గుర్తించింది. రాజస్థాన్, మహారాష్ట్ర, హరియాణా, కేరళం వంటి రాష్ట్రాల్లో ఈ నెట్‌వర్క్ విస్తరించినట్లు అధికారులు భావిస్తున్నారు. పుణె నుంచి ఇతర రాష్ట్రాలకు ప్రశ్నపత్రం లీక్ కావడంలో శుభమ్ ఖైర్నార్ కీలక పాత్ర పోషించారని సీబీఐ అనుమానిస్తోంది. ఖైర్నార్ ఆ ప్రశ్నపత్రాన్ని యశ్ యాదవ్ అనే నిందితుడికి అందించారు. యశ్ యాదవ్ ఏప్రిల్ 29న ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ప్రశ్నపత్రాలను పీడీఎఫ్ ఫార్మాట్‌లో టెలిగ్రామ్ ద్వారా వేరేవారికి పంపారు. ప్రశ్నపత్రాలు పంపిణీ కోసం నిందితులు సోషల్ మీడియా, టెలిగ్రామ్ గ్రూపులు, కోచింగ్ సెంటర్లను ఉపయోగించుకున్నారు. కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు, కొందరు తల్లిదండ్రులు కూడా మధ్యవర్తులుగా వ్యవహరించినట్లు సీబీఐ అనుమానిస్తోంది. ఆర్థిక లావాదేవీలు, కాల్ రికార్డులు, డిజిటల్ ఆధారాలను అధికారులు విశ్లేషిస్తున్నారు.

# యూపీలో బుల్డోజర్ యాక్షన్

**-లాయర్ ఛాంబర్ల కూల్చివేత**



లఖ్‌నవూ: ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూలో అక్రమ కట్టడాల కూల్చివేతకు యోగి ఆదిత్యనాథ్ సర్కార్ మరోసారి 'బుల్డోజర్ యాక్షన్'కు దిగింది. జిల్లా మెజిస్ట్రేట్ (ఐవీ) కార్యాలయం వెలుపల 240 లాయర్ ఛాంబర్ల కూల్చివేత పనులు ఆదివారం ప్రారంభం కావడంతో ఒకింత ఉద్రిక్తత చోటుచేసుకుంది. పాత హైకోర్టు కాంప్లెక్స్, సెషన్స్ కోర్టు, రిజిస్ట్రీ కార్యాలయం, డీఎం కార్యాలయం సమీపంలోని అక్రమ కట్టడాలను బుల్డోజర్లతో తొలగిస్తున్నారు. ఛాంబర్ల అక్రమ నిర్మాణాలపై ప్రజాప్రయోజనాల వ్యాజ్యం దాఖలు కావడంతో వాటి కూల్చివేతకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. అక్రమ కట్టడాలను మున్సిపల్ కార్పొరేషన్ గుర్తించి వాటిపై గత మంగళవారంనాడు నోటీసులు అంటించింది. మే 16వ తేదీలోగా ఆక్రమణదారులు ఆ కట్టడాలను తొలగించాలని ఆదేశించింది.

**లాయర్ల నిరసన.. లాఠీచార్జి**

స్వాస్థ్య భవన్ క్రాసింగ్ వద్ద కూల్చివేత డ్రైవ్ ప్రారంభం కావడంతో లాయర్లు నిరసనకు దిగారు. కూల్చివేతలను నిలిపివేయాలంటూ బుల్డోజర్లను అడ్డుకుని బైఠాయించారు. అఖండ రామాయణ పఠనం సాగించారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి జరిపారు. అనంతరం కూల్చివేతల ప్రక్రియ ప్రారంభమైంది. నిరసనల్లో బ్రాహ్మణులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారని పలువురు లాయర్లు ఆరోపించారు. లఖ్‌నవూ సెషన్స్ కోర్టులో 27,000 మంది లాయర్లు ఉండగా, పరిమిత సంఖ్యలో మాత్రమే ఛాంబర్లు ఉన్నాయి. దీంతో రిజిస్ట్రీ కార్యాలయం మార్గంలోని ఒక డ్రైనేజీని ఆక్రమించి లాయర్లు ఛాంబర్లు నిర్మించినట్టు ఆరోపణలు ఉన్నాయి. అయితే నోటీసుల తర్వాత చాలామంది లాయర్లు తమ ఛాంబర్లను స్వచ్ఛందంగా తొలగించారు. కాగా, హైకోర్టు ఆదేశాల ప్రకారమే తాము అక్రమ కట్టడాల కూల్చివేతలు చేపట్టామని, తమకు సహకరించాల్సిందిగా లాయర్లను కోరామని, తగినంత పోలీసు బలగాలను మోహరించామని డీసీపీ (వెస్ట్) కమలేష్ దీక్షిత్ ఈ సందర్భంగా తెలిపారు.

# పార్టీ పెట్టి ఉంటే గెలిచేవాడిని

- తనకు ఎవరిపైనా ద్వేషం లేదు
- విజయ్ సీఎం కాకుండా అడ్డుకోవాలని ప్రయత్నించలేదు
- కమల్ అయితే అసూయపడతా
- తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్



చెన్నై: సూపర్‌స్టార్ రజనీకాంత్ తాజాగా చేసిన రాజకీయ వ్యాఖ్యలు తమిళనాడులో చర్చనీయాంశంగా మారాయి. రాజకీయాల విషయంలో తనపై వస్తున్న అనేక ప్రచారాలపై ఆయన స్పందించారు. చెన్నైలో ఆదివారం రజనీకాంత్ మీడియాతో మాట్లాడారు. తమిళనాడు ప్రజలు మార్పు కోరుకున్నారని పేర్కొన్నారు. అలాగే నటుడు విజయ్ సీఎం కావడం తనకు సంతోషమేనని వ్యాఖ్యానించారు. తనకు ఎవరిపైనా ద్వేషం లేదని స్పష్టం చేశారు. విజయ్ సీఎం కాకుండా అడ్డుకోవాలని తాను ఎప్పుడూ ప్రయత్నించలేదని స్పష్టం చేశారు. తాను పార్టీ పెట్టి ఉంటే కచ్చితంగా గెలిచేవాడినని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇకపై రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదని స్పష్టం చేశారు. తమిళనాడు మాజీ సీఎం ఎంకే స్టాలిన్‌ను ఇటీవల తాను కలిసిన విషయంపై కూడా రజనీకాంత్ స్పందించారు. ఆ భేటీలో ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదని తేల్చిచెప్పారు. స్టాలిన్ తనకు మంచి మిత్రుడని, స్నేహపూర్వకంగానే కలిశానని స్పష్టం చేశారు. ఈ సమావేశాన్ని రాజకీయ కోణంలో చూడొద్దని సూచించారు. కమల్‌హాసన్ సీఎం అయితే అసూయపడతానని చమత్కరించారు. విజయ్ తనకు సమవుజ్జీ అనుకోవడం లేదని తెలిపారు. అన్ని పార్టీల్లోనూ తనకు అభిమానులుంటారని పేర్కొన్నారు. రజనీకాంత్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తమిళ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా విజయ్ రాజకీయ ప్రవేశం, తమిళ నాడు భవిష్యత్తు ఎన్నికల నేపథ్యంలో రజనీ చేసిన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. అభిమానులు, రాజకీయ వర్గాలు ఆయన వ్యాఖ్యలపై భిన్నంగా స్పందిస్తున్నాయి.



## రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం

## రెండు కోచ్‌లు దగ్ధం

తిరువనంతపురం: కోటా రైల్వే డివిజన్ పరిధిలో ఆదివారం తెల్లవారుజామున రాజధాని ఎక్స్‌ప్రెస్ రైల్లో అగ్ని ప్రమాదం సంభవించింది. తిరువనంతపురం నుంచి ఢిల్లీ వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్ రైల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఒక బోగీలో మొదలైన మంటలు క్షణాల వ్యవధిలోనే పక్కనే ఉన్న మరో బోగీలోకి కూడా వ్యాపించాయి. సకాలంలో గమనించిన లోకో పైలట్.. రైల్వే సిబ్బంది వెంటనే అప్రమత్తమై రైలును నిలిపివేశారు. తిరువనంతపురం నుంచి హజ్రత్ నిజాముద్దీన్‌కు బయలుదేరిన రాజధాని ఎక్స్‌ప్రెస్ (12431) మధ్యప్రదేశ్‌లోని రత్లాం స్టేషన్ నుంచి కదిలింది. రైలు ఆలోట్ - విక్రమ్‌గఢ్ రైల్వే స్టేషన్ల మధ్యలో వెళుండగా తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు అలుముకోవడంతో ప్రయాణికులు కేకలు వేశారు. అప్రమత్తమైన సిబ్బంది వెంటనే రైలును నిలిపివేసి ప్రయాణికులను సురక్షితంగా కిందికి దించారు. రెస్క్యూ బృందాలు, అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగాయి. మంటలు వ్యాపించిన రెండు బోగీలను రైలు నుంచి వేరు చేశారు. దాంతో పెద్ద ప్రమాదం తప్పింది.

# భారత్‌కు తిరిగిరానున్న చోళుల చారిత్రక రాగి పలకలు

## -నెదర్లాండ్స్ అంగీకారం

ప్రధాని నరేంద్ర మోదీ నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా ఒక చారిత్రక పరిణామం చోటుచేసుకుంది. 11వ శతాబ్దానికి చెందిన చోళుల కాలంనాటి రాగి పలకలను భారత్‌కు తిరిగి అప్పగించేందుకు నెదర్లాండ్స్ అంగీకరించింది. ఈ అప్పగింత ప్రక్రియలో మోదీ స్వయంగా నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌తో కలిసి పాల్గొన్నారు. మొత్తం 21 పెద్ద పలకలు, 3 చిన్న పలకలు ఉన్న ఈ సేకరణ రాజేంద్ర చోళ పాలనా కాలానికి సంబంధించినది. ప్రపంచంలోనే అత్యంత అందమైన భాషల్లో ఒకటైన తమిళంలో లిఖించిన ఈ పలకలు భారత చరిత్రకు అమూల్యమైన నిధులని మోదీ అభివర్ణించారు. ఈ వాపసీ భారతీయులందరికీ గర్వకారణమని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు.



## 'గంగా' ఒప్పందంపై కొత్త మెలిక

### -భారత్‌తో సంబంధాలు అందుకే ఆధారపడతాయన్న బంగ్లాదేశ్



భవిష్యత్తులో భారత్‌తో సంబంధాల కొనసాగింపు గంగానది నీటి పంపకాల కొత్త ఒప్పందంపైనే ఆధారపడి ఉంటుందని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ శనివారం ప్రకటించింది. 1996లో అప్పటి ప్రధాని షేక్ హసీనా హయాంలో కుదిరిన ఇండో-బంగ్లాదేశ్ గంగానది నీటి ఒప్పందం ఈ డిసెంబర్‌తో ముగియనుంది. ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా కొత్త ఒప్పందం కోసం భారత్‌తో చర్చలు జరపాలని దీప్తీ డిమాండ్ చేసింది. కొత్త ఒప్పందాలకు కాలపరిమితి ఉండకూడదని మంత్రి మీర్జా ఫఖ్రుల్ ఇస్లాం ఆలంగీర్ షరతు పెట్టారు. బంగ్లాదేశ్‌లో పద్మగా పిలువబడే గంగానది అక్కడి మూడో వంతు జనాభా జీవనాధారం. ఫరక్కా బ్యారేజ్ వల్ల ఎండాకాలంలో నీటి ప్రవాహం తగ్గి పంటలు దెబ్బతింటున్నాయని బంగ్లాదేశ్ వాదిస్తోంది. ఈ నేపథ్యంలో పద్మపై మెగా బ్యారేజ్ నిర్మాణానికి 2033 గడువు నిర్ణయించిన బంగ్లాదేశ్ -ఈ విషయంలో భారత్‌తో సంప్రదింపుల అవసరం లేదని ఏకపక్షంగా ప్రకటించింది.

## ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాశ్ పటేల్‌పై అవినీతి ఆరోపణలు

### - ప్రభుత్వ నిధులతో లగ్జరీ జీవనం?

అమెరికా ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాశ్ పటేల్‌పై ప్రభుత్వ నిధులను వ్యక్తిగత అవసరాలకు దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. గత మే 10న ఆయన తన ప్రేయసి అలెక్సిస్ విల్కిన్స్‌తో కలిసి ఎఫ్‌బీఐ జెట్‌లో ఫిలడెల్ఫియా వెళ్లి, 50,000 డాలర్ల (దాదాపు రూ.47లక్షలు) విలువైన ప్రైవేట్ సూట్ అద్దెకు తీసుకుని కాన్సర్ట్ వీక్షించారు. ఆ కాన్సర్ట్ ముగిసే వరకు విమాన, భద్రతా సిబ్బంది రాత్రి 11 గంటల వరకు విధుల్లో ఉండి అదనపు వేతనాలు తీసుకున్నారు. అంతకుముందు పెర్ల్ హార్బర్‌లో USS అరిజోనా యుద్ధ సమాధి సమీపంలో నిర్వహించిన వివాదాస్పద VIP స్నార్కెలింగ్ కార్యక్రమంతో ఆయన ఇప్పటికే విమర్శలు ఎదుర్కొంటున్నారు. సూట్‌కు డబ్బెవరు చెల్లించారని మీడియా అడిగిన ప్రశ్నకు కాశ్ పటేల్ స్పందించడానికి నిరాకరించారు.




## భారత్‌కు సురక్షితంగా ఎల్పీజీ ట్యాంకర్ 'సైమీ'



మార్షల్ ఐలాండ్స్ జెండాతో నడిచే ఎల్పీజీ ట్యాంకర్ 'సైమీ' దాదాపు 20 వేల టన్నుల ఇంధనంతో గుజరాత్‌లోని కండ్లా పోర్టుకు సురక్షితంగా చేరుకుంది. మే 13న హర్మూజ్ జలసంధిని దాటిన 'సైమీ' నాలుగు రోజుల తర్వాత భారత్‌కు చేరింది. ఉద్రిక్త పరిస్థితుల్లో హర్మూజ్‌ను విజయవంతంగా దాటిన 11వ ఎల్పీజీ ట్యాంకర్‌గా ఇది నిలిచింది. షిప్పింగ్, విదేశాంగ, రక్షణ, చమురు శాఖల సమన్వయంతో ఈ ప్రయాణం విజయవంతమైంది. అయితే, 75 రోజులుగా కొనసాగుతున్న అంతరాయాల కారణంగా భారత ముడిచమురు నిల్వలు ఫిబ్రవరిలో ఉన్న 107 మిలియన్ బ్యారెల్స్ నుంచి ప్రస్తుతం 91 మిలియన్ బ్యారెల్స్‌కు పడిపోయినట్లు ఇంధన విశ్లేషణ సంస్థ కెప్లర్ తెలిపింది. సరఫరాలో అంతరాయాలు కొనసాగితే రిఫైనరీల నిర్వహణ తీవ్రంగా దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## మసాజ్ పేరిట మహిళలకు వేధింపులు

### భారతీయ సంతతి వ్యక్తికి ఆస్ట్రేలియా కోర్టు కఠిన శిక్ష

న్యూఢిల్లీకి చెందిన సుమిత్ సతీష్ రస్తోగి (39) మసాజ్‌పార్లర్ నిర్వహణపేరిట మహిళలను లైంగికంగా వేధించిన కేసులో ఆస్ట్రేలియా కోర్టు 13 సంవత్సరాల 10నెలల జైలు శిక్ష విధించింది. 2011లో ఆస్ట్రేలియా వెళ్లిన సుమిత్, అడిలైడ్ లోని గ్లెన్‌లెగ్‌లో మసాజ్ పార్లర్ నడిపేవాడు. 2021 అక్టోబర్ నుంచి 2022 జూలై మధ్య 61 మంది మహిళలపై అసభ్యంగా వీడియోలు తీయడం,



శారీరకంగా వేధించడంతో సహా మొత్తం 97 నేరాలకు పాల్పడ్డాడు.బాధితుల ఫిర్యాదు మేరకు జూలై 2022లో అతడిని అరెస్టు చేశారు. బాధిత మహిళలు తీవ్రమైన మానసిక వేదనకు గురయ్యారని కోర్టు పేర్కొంది. విధించిన శిక్షలో 10 సంవత్సరాల 10 నెలలపాటు పెరోల్ మినహాయింపు లేదు -- అంటే 2035 వరకు అతడికి పెరోల్ రాదు. శిక్ష పూర్తయిన తర్వాత అతడిని భారత్‌కు పంపాలని కూడా కోర్టు ఆదేశించింది.

## కాంగోలో ఎబోలా విజృంభణ

### - 88 మంది మృతి, డబ్ల్యుహెచ్‌వో గ్లోబల్ ఎమర్జెన్సీ ప్రకటన



రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఎబోలా వైరస్ విజృంభించి 88 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 300 మంది వైరస్ బారిన పడినట్లు స్థానిక అధికారులు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించింది. 1976లో ఎబోలాను తొలిసారి గుర్తించినప్పటి నుంచి ఇది 17వ వ్యాప్తి అని డబ్ల్యూహెచ్‌ఓ తెలిపింది. ప్రపంచ దేశాలకు తక్షణ ముప్పు లేకున్నా, పొరుగు దేశాలకు వేగంగా వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ వైరస్‌కు ప్రత్యేకంగా ఆమోదించిన వ్యాక్సిన్లు లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సరిహద్దుల వెంట స్క్రీనింగ్ నిర్వహించాలని, అదే సమయంలో సరిహద్దులు మూయవద్దని ప్రపంచ దేశాలకు డబ్ల్యూహెచ్‌ఓ సూచించింది.

## యూఏఈ బరాకా అణు విద్యుత్ కేంద్రంపై డ్రోన్ దాడి

### ఇరాన్ హస్తం ఉందన్న అనుమానం

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని బరాకా అణువిద్యుత్ కేంద్రంపై డ్రోన్ దాడి జరిగింది. దాడిలో విద్యుత్ జనరేటర్ వద్ద మంటలు చెలరేగినప్పటికీ, ప్రాణ నష్టం గాని రేడియేషన్ ముప్పు గాని లేదని అబుధాబీ అధికారులు స్పష్టం చేశారు. దాడికి బాధ్యత ఇప్పటివరకు ఏ సంస్థ స్వీకరించలేదు. ఇటీవల ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ క్షిపణి వ్యవస్థలకు, సైనిక దళాలకు ఖూజా ఆతిథ్యం ఇవ్వడంపై ఆగ్రహంగా ఉన్న ఇరాన్ ఈ దాడులకు పాల్పడి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ చర్చలు ముందుకు సాగని తరుణంలో ఈ ఘటన మరింత ఆందోళన కలిగిస్తోంది.



# ప్లే ఆఫ్స్‌కు బెంగళూరు

- పంజాబ్ కింగ్‌కు మరో ఓటమి
- ఈ సీజన్‌లో చేరిన తొలిజట్టుగా రికార్డ్
- అర్ధసెంచరీలతో రాణించిన కోహ్లీ, అయ్యర్

బెంగళూరు: ఐపీఎల్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అదర గొడుతోంది. అద్భుతమైన ప్రదర్శనలతో ఈ సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరిన తొలి జట్టుగా నిలిచింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ ఘన విజయం సాధించింది. 223 పరుగుల లక్ష్య ఛేదనలో పంజాబ్.. పూర్తిగా తడబడింది. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 199 పరుగులకే పరిమితమైంది. దీంతో ఆర్సీబీ 23 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. శశాంక్ సింగ్(56) హాఫ్ సెంచరీ చేసినా పంజాబ్‌కు ఓటమి తప్పలేదు. కూపర్ కనోలీ (37), సూర్యాంశ్(35), స్టోయినిస్(37), అజ్మతుల్లా (14) పరుగులు చేశారు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. ప్రియాంశ్ ఆర్య(0), ప్రభ్‌సిమ్రన్ సింగ్(2), శ్రేయస్ అయ్యర్ (1) తీవ్రంగా విఫలమయ్యారు. ఆర్సీబీ బౌలర్లలో రసిక్ సలామ్ దార్ 3, భువనేశ్వర్ కుమార్ 2, హేజిల్‌వుడ్, సుయాశ్ శర్మ, షెఫర్డ్ తలొక వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో ఆర్సీబీ 18 పాయింట్లతో ఈ సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరిన తొలి జట్టుగా నిలిచింది. మరోవైపు పంజాబ్ కింగ్స్‌కు ఇది వరుసగా ఆరో ఓటమి కావడం గమనార్హం. అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 222 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ(58; 37 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), వెంకటేశ్ అయ్యర్(73; 40 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. బెథెల్(11) మరోసారి విఫలమయ్యాడు. దేవదత్ పడిక్కల్(45; 25 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), టిమ్ డేవిడ్(28; 12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) క్రీజులో ఉన్నంత సేపు దూకుడుగా ఆడారు. పంజాబ్ బౌలర్లలో హర్‌ప్రీత్ బ్రార్ 2, అర్షదీప్ సింగ్, చాహల్ తలొక వికెట్ పడగొట్టారు.







## ప్రేక్షకులు లేకుండా ఐపీఎల్

### కేంద్రానికి సీటీఐ ఛైర్మన్ లేఖ



ఢిల్లీ: ఐపీఎల్ 2026 కీలక దశకు చేరుకుంది. మే 24తో లీగ్ స్టేజ్ మ్యాచ్‌లు ముగియనున్నాయి. ప్లే ఆఫ్స్ బెర్తుల కోసం పోటీ రసవత్తరంగా మారుతోన్న సమయంలో.. ఐపీఎల్ అభిమానులకు ఓ షాకింగ్ న్యూస్ వచ్చింది. ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లను ప్రేక్షకులు లేకుండా కొన్ని వేదికల్లోనే నిర్వహిం చాలని ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) ఛైర్మన్ బ్రిజేశ్ గోయల్ కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు లేఖ రాశారు. పశ్చిమాసియా సంక్షోభం దృష్ట్యా ఇంధన కొరత ఏర్పడ్డ కారణంగా చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొ న్నారు. 'మిగిలిన ఐపీఎల్ మ్యాచ్‌లకు కొత్త షెడ్యూల్ రూపొందించాలి. కొన్ని స్టేడియాల్లోనే మ్యాచ్‌లను నిర్వహించాలి. దీనివల్ల లక్షల లీటర్ల పెట్రోల్, డిజిల్ ఆదా అవుతాయి. జట్ల నిరంతర రాకపోకల వల్ల విమాన ఇంధన (ఏటీఎఫ్) నిల్వలపై పడే భారాన్ని కూడా తగ్గించే అవకాశం ఉంటుంది' అని గోయల్ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ఐపీఎల్ 2026లో మే 16 వరకు 60 మ్యాచ్‌లు జరిగాయి. లీగ్ స్టేజ్‌లో మరో 10 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. తర్వాత నాలుగు ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లు జరుగుతాయి. మే 26న తొలి క్వాలిఫయర్‌కు ధర్మశాల ఆతిథ్యమివ్వనుంది. ఎలిమినేటర్(మే 27), క్వాలిఫయర్-2 మ్యాచ్ (మే 29) ఛండీగడ్‌లో జరగనున్నాయి. మే 31న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం ఫైనల్ మ్యాచ్‌కు వేదిక కానుంది.

### ప్లేఆఫ్స్ రేసులోనే నైట్‌రైడర్స్

కోల్‌కతా: లీగ్ చివరిదశకు చేరుతున్న తరుణంలో ఆట రసవత్తరంగా మారుతోంది. మరో గెలుపుతో ప్లేఆఫ్స్‌లో అడుగుపెట్టాలనుకున్న గుజరాత్ టైటాన్స్‌కు కోల్‌కతా నైట్‌రైడర్స్ బ్రేక్ వేసింది. దీంతో నైట్‌రైడర్స్ తమ ఆశలను సజీవంగా ఉంచుకొంది. ఫిన్ ఆలెన్ (35 బంతుల్లో 4 ఫోర్లు, 10 సిక్సర్లతో 93) విజృంభించడంతో శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో టైటాన్స్‌పై 29 పరుగులతో కేకేఆర్ గెలిచింది. వరుసగా ఐదు విజయాల తర్వాత గుజరాత్‌కిది తొలి ఓటమి. ప్రస్తుతం 11 పాయింట్లతో ఉన్న రహానె సేన మరో 2 మ్యాచ్‌లలో గెలిస్తే 15 పాయింట్లకు చేరుతుంది.

# విరాట్ కోహ్లీ అరుదైన రికార్డ్

### ఒకే ఫ్రాంచైజీ తరపున ఓపెనర్‌గా 5500 పరుగులు

బెంగళూరు: ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరుగుతోన్న కీలక పోరులో కోహ్లీ ఐపీఎల్ చరిత్రలోనే ఎవరూ అందుకోని ఘనతను సాధించాడు. ఒకే ఫ్రాంచైజీ తరపున ఓపెనర్‌గా 5,500 పరుగులకు పైగా చేసిన ఒకే ఒక్క బ్యాటర్‌గా విరాట్ చరిత్ర సృష్టించాడు. పంజాబ్‌తో మ్యాచ్‌కు ముందు విరాట్ ఈ ఫీట్ అందుకోవడానికి కేవలం 7



పరుగుల దూరంలో నిలిచాడు. ధర్మశాలలో జరుగుతోన్న మ్యాచ్‌లో అజ్మతుల్లా బౌలింగ్‌లో సిక్సర్ బాది.. ఈ అరుదైన ఫీట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో ఓపెనర్‌గా 5,500కు పైగా పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో శిఖర్ ధావన్, డేవిడ్ వార్నర్ ఉన్నారు. కానీ వారిద్దరూ పలు ఫ్రాంచైజీల తరపున ఈ ఘనత సాధించారు. కోహ్లీ మాత్రం ఆర్సీబీ తరపునే ఈ మైలురాయిని చేరుకోవడం విశేషం.

**ఈ సీజన్‌లో 500 ప్లస్ పరుగులతో మరో రికార్డు..**

పంజాబ్ కింగ్స్‌తో జరుగుతోన్న మ్యాచులో కోహ్లీ మరో రికార్డును కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో విరాట్ 500కి పైగా పరుగులు చేశాడు. దీంతో 9 ఐపీఎల్ సీజన్లలోనూ 500 ప్లస్ పరుగులు చేసిన బ్యాటర్‌గా ఘనత సాధించాడు. డేవిడ్ వార్నర్ 7, కేఎల్ రాహుల్ 7, శిఖర్ ధావన్ 5 సీజన్లలో ఈ ఘనత సాధించి కోహ్లీ తరువాతి స్థానాల్లో నిలిచారు.



## సాకేత్ జంటకు డబుల్స్ టైటిల్

బెంగళూరు: తెలుగు కుర్రాడు సాకేత్ మైనేని కర్ణాటక ఓపెన్ టెన్నిస్ టోర్నీలో డబుల్స్ విజేతగా నిలిచాడు. శనివారం జరిగిన ఫైనల్లో భారత జోడీ సాకేత్/నికి పూనాచ 6-2, 6-3తో బిరుకోవ్ (రష్యా)/గ్రిగోరియ్ (కజకిస్థాన్) జంటను ఓడించి టైటిల్ అందుకుంది. వైజాగ్‌కు చెందిన సాకేత్‌కు ఇది కెరీర్‌లో 21వ ఏటీపీ చాలెంజర్ టైటిల్.

# ధోని ఐపీఎల్‌కు వీడోలు పలకనున్నాడా?

చెన్నై: ఐపీఎల్ 2026 కీలక దశకు చేరుకుంది. మరో వారంరోజుల్లో ఈ మెగా టోర్నీ ముగియనుంది. అయితే చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ప్లేయర్ ఎంఎస్ ధోని.. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అయితే చెన్నై హోం గ్రౌండ్ చెపాక్ వేదికగా మే 18న సీఎస్కే.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లోనైనా ధోని బరిలోకి దిగుతాడా? లేదా? అనే ప్రశ్న అభిమానులను కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో అభిమానులకు ఓ గుడ్ న్యూస్‌తో పాటు.. ఓ బ్యాడ్ న్యూస్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ధోనికి సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే కీలక పోరులో ధోని ఆడనున్నట్లు సమాచారం. అయితే ఆ మ్యాచ్‌లో ఆడి.. చెపాక్‌లో ఐపీఎల్‌కు రిటైర్‌మెంట్ ప్రకటిస్తాడని కథనాలు వస్తున్నాయి. వాటిపై క్రికెట్ వ్యాఖ్యాత హర్షా భోగ్లే ఆసక్తికర కామెంట్స్ చేశారు. 'సీఎస్కే-ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్‌లో సర్‌ప్రైజ్‌ను చూసే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో చెపాక్ వేదికగా ఒకే ఒక్క మ్యాచ్ మిగిలి ఉంది. అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసే నిర్ణయం వచ్చినా నేనేమీ అనుకోను' అని భోగ్లే విశ్లేషించాడు. దీంతో ధోని రిటైర్‌మెంట్ వార్తలకు మరింత బలం చేకూరింది. ఇదిలా ఉంటే, ఎస్ఆర్‌హెచ్‌తో జరిగే మ్యాచ్ సీఎస్కేకు అత్యంత కీలకం. అందులో నెగ్గితేనే ప్లే ఆఫ్స్‌కు వెళ్లే అవకాశాలు ఉంటాయి. మరోవైపు ఆ మ్యాచ్ సన్‌రైజర్స్‌కు కూడా అంతే కీలకం. గుజరాత్ టైటాన్స్‌పై ఎస్ఆర్‌హెచ్ అనూహ్యంగా 82 పరుగులు భారీ తేడాతో ఓడిన సంగతి తెలిసిందే. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో సీఎస్కే.. లఖ్‌నవూ చేతిలో ఘోర పరాజయాన్ని చవి చూసింది. 12 మ్యాచుల్లో



ఆరు విజయాలతో సీఎస్కే పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో కొనసాగుతోంది.

# చైతన్య రథం సినిమా


సోమవారం 18 మే 2026 X


## 'వీరభద్రుడు' విజయానికి
## విజయ్ దేవరకొండ సెల్యూట్..

తెలుగు స్టార్ హీరో విజయ్ దేవరకొండ, సూర్య స్టారర్ 'కరప్పు' (తెలుగు: వీరభద్రుడు) విజయాన్ని హృదయపూర్వకంగా అభినందించారు. ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ.. "తెరపై అద్భుతాన్ని ఆవిష్కరించడం కోసం ప్రతి సంవత్సరం తన సర్వస్వాన్ని ధారబోసే నటిస్తారు సూర్య అన్న. ఆ కష్టానికి ప్రతిఫలంగా థియేటర్లలో నెలకొన్న సందడి మనందరిలోనూ ఆనందాన్ని నింపుతోంది. దర్శకుడు ఆర్జే బాలాజీ, ప్రియమైన త్రిషకు కూడా శుభాకాంక్షలు" అని విజయ్ అన్నారు. దీనికి సూర్య తెలుగులో స్పందిస్తూ.. "హహ్హహ్హ.. ఇదంతా మన ప్రియమైన ఫ్యాన్స్ కోసం. అది సర్లే కానీ, మంచి హాలీడే స్పాట్ చెప్పొచ్చు కదా.." అని అడిగారు. దానికి విజయ్ గట్టిగా కౌంటర్ ఇచ్చారు.. "మన ప్రధానమంత్రి విదేశాలకు వెళ్లొద్దని కోరారు కాబట్టి, ఇండియాలో మంచి హాలీడే స్పాట్స్ వాట్సాప్లో పంపుతా" అంటూ నవ్వించారు. ఈ ఇద్దరు హీరోల స్నేహపూర్వక సంభాషణ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కోర్టుల్లో న్యాయం దొరక్క ఇబ్బంది పడుతున్న వారికి అండగా నిలబడేందుకు వీరభద్రుడు స్వయంగా భూమ్మీదకు వచ్చాడు.. న్యాయానికి దేవాలయమైన కోర్టును స్వార్థానికి వాడుకునే వారందరికీ బుద్ధి చెప్పాడు అన్న థ్రిల్లింగ్ కథాంశంతో ఆర్జే బాలాజీ దర్శకత్వంలో ఈ చిత్రం వెలువడింది.



## మెగా 158కి మే 21 ముహూర్తం..
### కొత్త పాత్రలో చిరంజీవి సెన్సేషన్!



మెగాస్టార్ చిరంజీవి మరో పవర్ఫుల్ చిత్రానికి సన్నద్ధమవుతున్నారు. దర్శకుడు బాబీతో కలిసి 'మెగా 158' వర్కింగ్ టైటిల్తో రూపొందనున్న ఈ చిత్రం మే 21న పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభం కానుంది. "158 కోసం సిద్ధమవుతున్నా. బాబీ మే 21న ముహూర్తం. ఇంకో నాలుగైదు రోజుల్లో కలుస్తున్నాం" అని కేవీఎన్ ప్రొడక్షన్స్ జిమ్లో కసరత్తులు చేస్తున్న చిరు వీడియోను పంచుకుంది. ఈ చిత్రం పూర్తిగా యాక్షన్ ప్రాధాన్యమున్న కథతో రూపొందనుందని, చిరు మునుపెన్నడూ చేయని శక్తిమంతమైన పాత్రలో కనిపిస్తారని సమాచారం. అంతేకాకుండా మరో స్టార్ హీరో కూడా తెర పంచుకునే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది -దానిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## విమానంలో మొదలైన మిస్టరీ..
### 'జెట్లీ' ఇప్పుడు జియో హాట్స్టార్లో!



కమెడియన్ సత్య హీరోగా నటించిన యాక్షన్-కామెడీ చిత్రం 'జెట్లీ' ఈ నెల 25 నుంచి జియో హాట్స్టార్లో స్ట్రీమింగ్ కానుంది. దర్శకుడు రితేశ్ రానా రూపొందించిన ఈ చిత్రంలో వెన్నెల కిశోర్, శ్రీనివాస్ రెడ్డి, వైవా హర్ష, అజయ్ కీలక పాత్రలు పోషించారు. 'మిస్ యూనివర్స్ ఇండియా 2024' రియా సింఘా ఈ చిత్రంతోనే నటిగా పరిచయమయ్యారు.

కథేంటంటే.. ప్రజాపతి (అజయ్) రూ.15 వేల కోట్ల బ్యాంకింగ్ స్కామ్కు పాల్పడి దుబాయ్ పారిపోతాడు. కేంద్ర హోం మంత్రి మేల్కోటి (శ్రీనివాస్ వడ్లమాని) అతడిని తిరిగి దేశానికి రప్పించే బాధ్యతను భారత ఇంటెలిజెన్స్కి అప్పగిస్తాడు. ప్రాణాపాయం పసిగట్టిన ప్రజాపతి స్వయంగా లొంగిపోయినట్లు నటించి, తర్వాత తప్పించుకోవాలని ప్రణాళిక వేస్తాడు. దుబాయ్ నుంచి కొచ్చికి ప్రత్యేక విమానంలో తీసుకొస్తుండగా.. శత్రువులు అతడిని చంపేందుకు కుట్ర పన్నుతారు. సరిగ్గా ఆ క్షణంలో గతం మర్చిపోయిన స్థితిలో డాక్టర్ వేదవ్యాస్ (సత్య) విమానంలోకి ఎంట్రీ ఇస్తాడు. మరి ఆ తర్వాత ఏమైంది? వేదవ్యాస్ గతమేంటి? ఏజెంట్ శివానీ రాయ్ (రియా సింఘా), సినీ సుడోకు ఆడుకునే వెన్నెల కిశోర్ పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటి? అన్నది చిత్రంలో కీలకం. దాదాపు కథంతా ఒక విమానంలోనే జరగడం ఈ చిత్రానికి ప్రత్యేకత.

## పుట్టినరోజున పెద్ద నిర్ణయం..
## మంచు మనోజ్ ట్రస్ట్ ప్రారంభం!

నటుడు మంచు మనోజ్ తన పుట్టినరోజు (మే 20) సందర్భంగా 'ఐక్య ధైర్య సేన సమితి' అనే ట్రస్టును ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలను విస్తరించే లక్ష్యంతో మనోజ్, భార్య మౌనిక కలిసి ఈ నిర్ణయం తీసుకున్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ట్రస్ట్ పేరును అధికారికంగా ప్రకటించారు. "సేవా కార్యక్రమాల్లో మేం ముందుంటామని మీకు తెలుసు. ఇతరులకు సాయం చేయాలన్నది నేను, మౌనిక మా పెద్దల నుంచి నేర్చుకున్నాం. పదిమందికి సేవా చేయాలని ముందుకొచ్చే వారికి ఓ వేదికగా ఈ సమితిని ప్రారంభించాం" అని మనోజ్ వివరించారు. రక్తదానం, చిన్నారుల దత్తత సహా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఐదుగురు పిల్లలను దత్తత తీసుకుని చదివించాలన్న లక్ష్యం కూడా ఉందన్నారు. "ఆపన్నహస్తం కోసం ఎదురు చూసే ప్రతి ఒక్కరికీ ఉపయోగపడినప్పుడే ఈ ట్రస్ట్ విజయవంతమైనట్లు" అని నొక్కి చెప్పారు మనోజ్. ఈ ట్రస్ట్ మనోజ్ భార్య మౌనిక ఆలోచన అని ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు.






## పోటీయే తప్ప అసూయ లేదు..

తమిళ సూపర్స్టార్లు రజినీకాంత్, కమల్ హాసన్ మధ్య పోటీ ఉందే తప్ప అసూయ అనేదే లేదని ఎంపీ కమల్ హాసన్ స్పష్టం చేశారు. ఇటీవల రజినీకాంత్.. "విజయ్ సీఎం అయితే తనకెందుకు అసూయ? కమల్ సీఎం అయి ఉంటే అసూయపడేవాడిని" అని వ్యాఖ్యానించిన నేపథ్యంలో విలేకరులు కమల్ను ప్రశ్నించారు. "మేమిద్దరం ఇరవై ఏళ్ల వయసులోనే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోకూడదని నిర్ణయించు కున్నాం. వేర్వేరు పంథాల్లో సాగుతూ ఆరోగ్యకరమైన పోటీతోనే రాణిస్తున్నాం. మేం పోటీపడతాం కానీ అసూయపడతా మా? సినీరంగంలో ఉన్నా, క్రికెట్లో ఉన్నా ఇలాగే ఉండేవాళ్లం" అని కమల్ అన్నారు. సీఎం విజయ్కు ఇచ్చిన వినతి పత్రంలో కీలక అంశాలు ఏంటని అడిగిన విలేకరికి.. "వాటిని మీ మిత్రులే రాశారు. వినతిపత్రంలోని అంశాల్లో కీలకం ఏదో దానిని అండర్లైన్ చేసి చూపించడం మీ బాధ్యత" అని స్పందించారు. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామిని విజయ్ కలవకపోవడంపై మరో ప్రశ్నకు.. "మీలాగే చూస్తున్నాను, చోద్యం చూస్తున్నా" అంటూ ఘాటుగా సమాధానమిచ్చారు కమల్ హాసన్.

## పెళ్లి.. విడాకులు.. ప్రేమ మళ్లీ!
## 'సతీ లీలావతి' మే 20న సన్ నెక్స్ట్లో!

నటి లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ జంటగా నటించిన రొమాంటిక్ కామెడీ 'సతీ లీలావతి' ఈనెల 20న సన్ నెక్స్ట్ ఓటీటీలో తెలుగు, తమిళంలో స్ట్రీమింగ్ కానుంది. 'ఎస్ఎంఎస్', 'భీమిలి కబడ్డీ జట్టు' వంటి హిట్స్ అందించిన దర్శకుడు తాతినేని సత్య రూపొందించిన ఈచిత్రంలో మడోన్నా సెబాస్టియన్, నరేశ్, వీటీవీ గణేశ్, మొట్ట రాజేంద్రన్, సప్తగిరి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. కథేంటంటే.. స్టార్ డైరెక్టర్ లీలావతి (లావణ్య త్రిపాఠి)కి చిన్నప్పటి నుంచి తల్లిదండ్రుల గొడవల కారణంగా ఓ మానసిక భయం పెంచుకుంటుంది. సైకాలజిస్ట్ రామ్ సేతు (దేవ్ మోహన్) సాయంతో ఆ భయం నుంచి బయటపడటమే కాక, అతనితో ప్రేమలో పడుతుంది. తండ్రి (నరేశ్ వీకే) అనుమతితో పెళ్లి కూడా చేసుకుంటుంది. కానీ మూడేళ్ల తర్వాత సేతు.. నర్స్ నికోలా సెబాస్టియన్ (మడోన్నా సెబాస్టియన్)తో ప్రేమలో పడినట్లు చెప్పి విడాకులు అడుగుతాడు. దెబ్బతిన్న లీలా అతడిని కొట్టి ఇంట్లో బంధిస్తుంది! మరి సేతు నేపథ్యమేంటి? లాయర్ తమలపాకుల (వీటీవీ గణేశ్), నిర్మాత మెట్ట రాజర్ (మొట్ట రాజేంద్రన్), దొంగ (సప్తగిరి) పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటి? లీలావతి-సేతు విడిపోయారా లేదా తిరిగి ఒక్కటయ్యారా? అన్నదే ఈ చిత్ర కథాసారం.

